వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, మార్చి 21, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

వచ్చే నెలాఖరు కల్లా గురుకుల ప్రవేశ పరీక్షలు పూర్తి

కార్యాచరణ రూపొందించినగురుకుల సొసైటీలు

వచ్చే నెలలో ఇంటర్మీడియెట్,డిగ్రీ, పీజీలకు ప్రవేశ పరీక్షలు

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ముందుగా పరీక్షలు

హైదరాబాద్: గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించే అర్హత పరీక్షలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని గురుకుల విద్యాసంస్థల సొసైటీలు నిర్ణేశించుకున్నాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఏప్రిల్ నెలాఖరు నాటికే అన్నిరకాల ప్రవేశపరీక్షలను నిర్వహించాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా గురుకుల సొసైటీలు ఉమ్మడిగా నిర్వహించే ఐదో తరగతి ప్రవేశ పరీక్షను ఇప్పటికే పూర్తి చేశాయి. విడివిడిగా నిర్వహించే బ్యాక్‌లాగ్ ఖాళీలు, జూనియర్ కాలేజీల్లో ఫస్టియర్ అడ్మిషన్లు, డిగ్రీ, పీజీ కోర్సుల్లోనూ సంవత్సరం ప్రవేశాలకు అర్హత పరీక్షలను తేదీలను ప్రకటించి.. వేగంగా ఏర్పాట్లు చేస్తున్నాయి. గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి ప్రవేశాల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యాశాఖల ఆధ్వర్యంలోని గురుకుల సొసైటీలు ఉమ్మడిగా ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నాయి. దాదాపు 50వేల - 2లో

టార్గెట్ కాంగ్రెస్!..

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ప్రత్యేక వ్యూహం



లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ప్రత్యేక వ్యూహం

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు సీట్లు తగ్గేలా..

బీజేపీకి మెజార్టీ సీట్లు దక్కేలా కార్యాచరణ

జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌ను నిలువరించే లక్ష్యంలో భాగంగానే..

ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నుంచి

రాష్ట్ర కీలక నేతల దాకా హస్తం పార్టీపైనే విమర్శలు

వచ్చే ఐదేళ్లలో కాంగ్రెస్ రాష్ట్రాన్ని నాశనం చేస్తుందని ఆరోపణలు
ఇచ్చిన హామీల అమలుపై మభ్యపెడుతోందంటూ బీజేపీ ప్రచారం

'ప్రశ్నిస్తోంది తెలంగాణ' పేరిట వరుస కార్యక్రమాలు

వివిధ వర్గాల సమస్యలను ఎత్తిచూపుతూ నిరసనలు

అభివృద్ధి జరగాలంటే బీజేపీ అభ్యర్థులనే గెలిపించాలని విజ్ఞప్తులు

హైదరాబాద్: రాష్ట్రంలో 'టార్గెట్ కాంగ్రెస్' వ్యూహంతో బీజేపీ ముందుకెళుతోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కువ సీట్లు గెలిచిన, ఇటీవలి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కంటే కూడా కాంగ్రెస్‌పైనే ప్రధానంగా ఫోకస్ చేసింది. ప్రధాని మోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాల నుంచి రాష్ట్ర ముఖ్యనేతలు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్ తదితరుల దాకా అంతా హస్తం పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. జాతీయ స్థాయిలో ఈ రెండు పార్టీ లకు లోక్‌సభ ఎన్నికలు కీలకంగా మారిన నేపథ్యంలో.. రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌కు సీట్లు తగ్గేలా, అదే సమయంలో తాము మెజార్టీ స్థానాల్లో గెలిచేలా కార్యాచరణ అమలు చేస్తున్నారు. క్రమంగా విమర్శల దాడిని పెంచుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడున్నర నెలలు అవుతోందని.. ఆ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రైతు భరోసా, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలు ఏమైందంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు.

డబుల్ డిజిట్ ఇవ్వాలంటూ

రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లకు 15 చోట్ల అభ్యర్థులను బీజేపీ ఇప్ప టికే ప్రకటించింది. అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో ప్రచారాన్ని కూడా ప్రారంభించారు. రాష్ట్రంలో గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై విమర్శలు చేస్తూనే.. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ సర్కారు హామీల అమల్లో విఫలమైందంటూ ఎండగడుతున్నారు. బీఆర్ఎస్ ఎంపీ సీట్లు గెలిచి జాతీ య స్థాయిలో చేసేదేమీ లేదని.. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ అవి నీతి, అక్రమాల పాలన వస్తుందని ఆరోపిస్తున్నారు.

'ప్రశ్నిస్తున్న తెలంగాణ'.. పేరిట క్యాంపెయిన్!: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌ను నిలదీసేందుకు, - 2లో

కేటీఆర్ ఆగ్రహం

రైతులంటే ఎందుకింత చిన్నచూపు?

ఢిల్లీ ప్రదక్షిణలే తప్ప రైతులపై కనికరం లేదా?

హైదరాబాద్: రాష్ట్రంలో పంటలు ఎండుతున్నా, వడగళ్లు ముంచెత్తినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేయడం తప్ప రైతుల వైపు కన్నెత్తి చూడటం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'ద్వారా ఆయన సీఎం రేవంత్‌కు పలు ప్రశ్నలు సంధించారు. సీఎంకు రైతుల కన్నీళ్లు, అన్నదాతల ఆర్తనాదాలు వినిపించడం లేదని, ఎన్నికల గోల తప్ప.. కష్టాలు పడుతున్న రైతులపై కనికరం లేదని విమర్శించారు. అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా నిరంతరం రాజకీయాల్లోనే మునిగి తేలుతున్నారని ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులపై పెడుతున్న శ్రద్ధ పంట నష్టం పరిశీలనపై ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. **ఢిల్లీలోని అధిష్టానం చుట్టూ చక్కర్లు కొట్టీ కొట్టీ..** రైతుల సమస్యలు వినే ఓపిక లేకుండా పోయిందా? అని వ్యాఖ్యానించారు.

కవిత అరెస్ట్‌లో నిబంధనల ఉల్లంఘన లేదు

పీఎంఎల్ఏలోని సెక్షన్ 19ను ఈడీ పాటించింది

కస్టడీ ఉత్తర్వుల్లో రౌజ్అవెన్యూ కోర్టు న్యాయమూర్తి

ఢిల్లీ: ఢిల్లీ మద్యం కేసులో తనను అరెస్ట్ చేసే విషయంలో పీఎంఎల్ఏ చట్టంలోని సెక్షన్-19 కింద ఉన్న నిబంధనలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) పాటించలేదన్న ఎమ్మెల్సీ కవిత వాదనలను రౌజ్ అవెన్యూ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ కొట్టేశారు. ఆమె అరెస్ట్ విషయంలో ఈడీ నిబంధనల ప్రకారమే నడుచుకొందని స్పష్టంచేశారు. ఈ నెల 15న హైదరాబాద్‌లో ఆమెను ఈడీ అరెస్ట్ చేసింది. 16న కోర్టులో హాజరు పరిచి.. కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై న్యాయమూర్తి వెలువరించిన తీర్పు కాపీ తాజాగా బయటికొచ్చింది. "ఢిల్లీలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వోద్యోగులకు రూ.100 కోట్ల లంచాలు ఇచ్చిన సౌత్ గ్రూప్‌లో నిందితురాలు భాగస్వామిగా ఉన్నట్లు, ఢిల్లీ ఎక్సైజ్ విధానాన్ని తమకు అనుకూలంగా మలుచుకోవడానికి తొలి నుంచీ నేరపూరిత కుట్రలో పాలుపంచుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసులో సహ నిందితులుగా ఉండి.. తర్వాత అప్రూవర్లుగా మారిన పి.శరత్‌చంద్రారెడ్డి, మాగుంట రాఘవ్, దినేశ్ అరోడా, ఇతర సహ నిందితులు సమీర్ మహేంద్రు, గోరంట్ల బుచ్చిబాబు, సాక్షి మాగుంట శ్రీనివాసులురెడ్డి, వి.శ్రీనివాసరావు, గోపీ కుమరన్‌లు ఇచ్చిన వాంగ్మూలాలు నిందితురాలి పాత్రకు అద్దంపడుతున్నాయి. కవితతో సమావేశమైన తర్వాతే.. మాగుంట శ్రీనివాసులురెడ్డి, అతని కుమారుడు మాగుంట రాఘవ్‌లు ఆమె అనుచరుడైన గోరంట్ల బుచ్చిబాబుకు రెండు విడతల్లో రూ.25 కోట్లు ఇచ్చినట్లు రికార్డుల్లోకి వచ్చింది. ఈ మొత్తంలో సగం తాను చెల్లిస్తానని నిందితురాలు హామీ ఇచ్చారు. ఈ కోణంలో ఇంకా దర్యాప్తు జరగాల్సి ఉంది. ఇచ్చిన ముడుపులను తిరిగి రాబట్టుకోవడానికి టోకు వ్యాపార సంస్థ ఇండోస్పిరిట్‌లో భాగస్వామిగా చేర్చిన అరుణ్ రామచంద్రన్ పిళ్లై నిందితురాలి ప్రతినిధి/బినామీనే. కొన్ని మొబైల్ ఫోన్లను ఫార్మాట్, ట్యాంపరింగ్ చేసినట్లు ఆమెపై ఆరోపణలున్నాయి. మనీ లాండరింగ్ నేరంలో భాగస్వామి కావడంతోపాటు, కీలకపాత్ర పోషించినట్లు రికార్డులు చెబుతున్నాయి. దర్యాప్తు అధికారి సమర్పించిన కేస్ ఫైల్‌ను పరిశీలిస్తే విచారణకు ఆమె హాజరు కాకపోవడం వల్ల దర్యాప్తు స్తంభించినట్లు కనిపిస్తోంది. నేరపూరిత ఆదాయంలోని ప్రధాన భాగాన్ని వెలికితీయడానికి ఆమెను విచారించాల్సిన - 2వ పేజీలో

తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

హైదరాబాద్: తెలంగాణ ఇన్‌ఛార్జి గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఉదయం రాజ్‌భవన్‌లో హైకోర్టు చీఫ్ జస్టిస్ లోక్ ఆరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, రాష్ట్ర సీఎస్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం.. ఇంఛార్జి గవర్నర్ రాధాకృష్ణన్తో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర పరిస్థితులు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అంశాల పై రాధాకృష్ణన్‌కు సీఎం రేవంత్ వివరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జార?ండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్, తెలంగాణకు ఇన్‌ఛార్జి గవర్నర్‌గా, అలాగే పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. తమిళనాడు బీజేపీలో రాధాకృష్ణన్ సీనియర్ నేత. గతంలో బీజేపీకి ఆ రాష్ట్ర చీఫ్‌గా, కేరళ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జిగా, పలు కీలక పదవులను నిర్వహించారాయన. రెండుసార్లు లోక్‌సభకు కొయంబత్తూరు నుంచి ప్రాతినిధ్యం వహించారు.

ఐదు సీట్లపై పీటముడి

ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, భువనగిరి టికెట్లకు పోటీ తీవ్రం

కొలిక్కిరాని అభ్యర్థుల ఎంపిక

పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్, ఆదిలాబాద్ అభ్యర్థులను నేడు ప్రకటించే అవకాశం



హైదరాబాద్: కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఎక్కువ మంది పోటీపడుతున్న ఐదు నియోజక వర్గాలపై పీటముడి వీడలేదు. మరో రెండు, మూడు రోజుల్లో ఢిల్లీలో మళ్లీ జరిగే పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశంలో ఈ నియోజక వర్గాల అభ్యర్థులపై అధిష్ఠానం నిర్ణయం తీసుకోనుంది. తొలి జాబితాలో 4 సీట్లకు పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. ఈ నెల 19న ఢిల్లీలో జరిగిన సీఈసీ సమావేశంలో ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తయింది. మొత్తం 7 స్థానాలకు ఒక్కో పేరును రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ సిఫార్సు చేసినా వాటిలో భువనగిరిపై ఏకాభిప్రాయం కుదరక పక్కనపెట్టారు. మిగిలిన ఆరు స్థానాలైన పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్, ఆదిలాబాద్‌లకు అభ్యర్థులను పార్టీ గురువారం అధికారికంగా ప్రకటించ నుందని సమాచారం. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భువనగిరి, హైదరాబాద్ స్థానాలకు మరో దఫా జరిగే సీఈసీ సమావేశంలో పేర్లను ఖరారు చేయనున్నారు. వీటిలో మెదక్, హైదరాబాద్ మినహా మిగిలిన ఐదింటికి పోటీ ఎక్కువగా ఉంది.

భువనగిరి కోసం పలువురి పట్టు

భువనగిరి టికెట్‌ను మంత్రి కోమటిరెడ్డి సూచించిన వారికే ఇవ్వాలని మరో ఇద్దరు రాష్ట్ర నేతలు పట్టుబట్టడం వల్లనే ఈ నెల 19న జరిగిన సీఈసీ సమావేశంలో ఖరారు కాలేదని పార్టీ వర్గాల అంచనా. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా తన సతీమణికి ఈ టికెట్ ఇవ్వాలని గట్టిగా అడుగుతున్నారు. మరోవైపు, ఈ టికెట్ తనకే దక్కుతుందని పీసీసీ ఉపాధ్య క్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల నుంచి ప్రచారం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి కుటుంబానికి టికెట్ దక్కితే చామలతో పాటు, ఇతర నేతలు సహక రిస్తారా అనే చర్చ పార్టీలో సాగు తోంది. సినీ నటుడు అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖరరెడ్డి కూడా భువనగిరి టికెట్ కోసం గట్టిగా ప్రయ త్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో భువనగిరి అభ్యర్థిని ఖరారు చేయకుండా సీఈసీ పక్కన పెట్టింది. ఇక ఖమ్మం టికెట్ మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డికే దాదాపు ఖరారు కావచ్చని అంచనా. ఈ టికెట్ కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి సతీమణి కూడా దరఖాస్తు చేశారు. కానీ, భట్టి సోద రుడు మల్లు రవికి నాగర్‌కర్నూల్ టికెట్ దాదాపు ఖరారైనందున అదే కుటుంబానికి

- మిగతా 2వ పేజీలో

రైతులకు పరామర్శ

దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

బీజేపీ ఎంపీ బండి సంజయ్

ముస్తాబాద్/గంభీరావుపేట(సిరిసిల్ల): వడగళ్లు, ఇతర ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని, ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో సర్వేలు, సమీక్షలు, నివేదికల పేరుతో కాలయాపన చేయొద్దన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట, ముస్తాబాద్, పోతుగల్, గన్నెవారిపల్లెల్లో ఇటీవల వడగళ్లు, అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను బండి సంజయ్ బుధవారం పరిశీలించి, రైతులను ఓదార్చారు. గత ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని అమలుచేసి ఉంటే ఇప్పుడు అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడేవారు కాదని అభిప్రాయపడ్డారు. పంటల బీమా పేరుతో - 2లో

ఫోన్‌కాల్ రికార్డు

ఆర్డీవోపై సీఎస్‌కు ఫిర్యాదు చేశా: పొన్నం

హైదరాబాద్ నగర ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు

హైదరాబాద్, కమలాపూర్: తన ఫోన్ కాల్ రికార్డు చేసి, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు పంపిన హనుమకొండ ఆర్డీవోపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి ఫిర్యాదు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్డీవోపై సీఎస్ శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని బుధవారం ఆయన గాంధీభవన్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ చెప్పారు. కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో హనుమకొండ జిల్లా కమలాపూర్ తహసీల్దార్ మాధవితో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడినట్లుగా ఓ ఆడియో సామాజిక - 2వ పేజీలో

ఆర్డీవోపై సీఎస్‌కు ఫిర్యాదు చేశా: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

మాధ్యమాల్లో ఈ నెల 15న వైరల్ అయింది. ఆ సమయంలో మంత్రి మాట్లాడినప్పుడు తహసీల్దారు మాధవితోపాటు అప్పటి హనుమకొండ ఆర్డీవో రమేశ్ కుమార్ ఫోన్‌లైన్‌లో ఉన్నారు. ఈ ఆడియో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేతికి వెళ్లడం, సామాజిక మాధ్యమాల్లో విమర్శలు రావడంతో మంత్రి స్పందించారు. ఆడియో లీక్ చేశారంటూ ఆర్డీవోపై ఫిర్యాదు చేశారు. మీడియాతో ఇష్టాగోష్ఠిలో మంత్రి పొన్నం మాట్లాడుతూ "కాంగ్రెస్‌తో కరవు వచ్చిందంటూ ప్రతిపక్ష నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. గత సెప్టెంబరులో సరైన వర్షాలు పడలేదు. 2022-23 వాతావరణ నివేదికను ప్రజలకు తెలియజేస్తాం. హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలకు సింగూరు, గోదావరి, కృష్ణా, ఉస్మాన్‌సాగర్ నుంచి నీటిని తీసుకుంటున్నాం. అవసరమైతే బూస్టర్ పైపుల ద్వారా నాగార్జునసాగర్ నుంచి నీళ్లు తరలిస్తాం. ఎల్లంపల్లి నుంచి కూడా 3 టీఎంసీలు నగరానికి తరలిస్తున్నాం. కరవును ఎదుర్కోవడానికి ప్రతిపక్షాలు సహకరించాలి. పంట నష్టంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

బండి సంజయ్ అవినీతిపరుడు..: నా తల్లిని అవమానించిన దుర్మార్గుడు బండి సంజయ్. ఆయన అవినీతిపరుడని రాష్ట్రం మొత్తం కోడై కూస్తోంది. సంజయ్ అవినీతిపరుడు కాదని కిషన్‌రెడ్డి చెప్పగలరా? మాజీ మంత్రి గంగుల కమలాకర్, సంజయ్.. ఇద్దరూ లోపాయికారీ మిత్రులు. పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్‌లలో గట్టి పోటీ ఉంటుంది" అని పేర్కొన్నారు.

కవిత అరెస్ట్‌లో నిబంధనల ఉల్లంఘన లేదు

(మొదటి పేజీ తరువాయి)

అవసరం కనిపిస్తోంది.

పీఎంఎల్‌ఏ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించలేదు

పీఎంఎల్‌ఏ చట్టంలోని సెక్షన్-19 కింద పొందుపరిచిన అన్ని రకాల రక్షణలను అనుసరించే నిందితురాలిని ఈడీ అధికారులు అరెస్ట్ చేయడమే కాకుండా.. అరెస్ట్‌కు కారణాలను ఆమెకు లిఖితపూర్వకంగా ఇచ్చారు. ఇందులో చట్టంలోని నిబంధనల ఉల్లంఘన కనిపించలేదు. ఆమెను 15న సాయంత్రం 5.20 గంటలకు అరెస్ట్ చేసిన తర్వాత చట్టంలోని సెక్షన్-19(3) కింద పేర్కొన్న నిబంధనల ప్రకారం 24 గంటల్లోపు కోర్టు ముందు హాజరుపరిచారు. ఆమెను సూర్యాస్తమయానికి ముందే అరెస్ట్ చేశారు. సీఆర్‌పీసీ సెక్షన్లు 80, 81 ప్రకారం ట్రాన్సిట్ రిమాండ్ లేదని నిందితురాలు చెబుతున్నారు. సెక్షన్-19లోని నిబంధనల ప్రకారం ఆ అవసరం లేదు" అని ప్రత్యేక న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పిటిషన్‌పై రేపు విచారణ

దిల్లీ: దిల్లీ మద్యం కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో భారాస ఎమ్మెల్సీ కవిత ఈ నెల 18న దాఖలు చేసిన రిట్ పిటిషన్ శుక్రవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిలతో కూడిన ధర్మాసనం ముందు విచారణకు రానుంది. ఈమేరకు సుప్రీంకోర్టు రిజిస్ట్రీ లిస్ట్ చేసింది. కాగా, ఈడీ కస్టడీలో నాలుగో రోజూ కవిత విచారణ కొనసాగింది. కవిత సహాయకులు రాజేశ్, రోహిత్‌రావులను ఈడీ బుధవారం ప్రశ్నించింది. ఆమెను అరెస్టు చేసిన రోజు వీరిద్దరి ఫోన్లను సీజ్ చేసిన ఈడీ.. వాటిని వారి ముందే తెరిచి, వాటిలోని వివరాలపై ప్రశ్నించినట్లు తెలిసింది. ఇద్దర్నీ సాక్షులుగా పరిగణిస్తూ నోటీసులు పంపడంతో విచారణకు హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వీరి విచారణ కొనసాగింది. మరోవైపు, ఈడీ కార్యాలయంలో ఆమెను సోదరుడు కేటీఆర్, న్యాయవాది మోహిత్‌రావు కలిశారు.

వైద్య, ఆరోగ్యశాఖలో 5,348 పోస్టుల భర్తీ

అత్యధికంగా డీఎంఈలో 3,235 ఉద్యోగాలు

ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థికశాఖ

హైదరాబాద్: రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖలో 5,348 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, వైద్య విద్య డైరెక్టరేట్, తెలంగాణ వైద్య విధాన పరిషత్, ఐపీఎం, ఆయుష్, ఔషధ నియంత్రణ మండలి, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రుల్లో పోస్టులను భర్తీ చేయనున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, స్టాఫ్‌నర్సులు, ఏఎన్‌ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, బయో మెడికల్, ఆడియో విజువల్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులు సహ వివిధ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ పోస్టుల భర్తీకి అనుమతినిస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. అత్యధికంగా వైద్యవిద్య డైరెక్టర్ (డీఎంఈ) పరిధిలో 3,235 పోస్టులను భర్తీ చేస్తారు. కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుతో పాటు బోధనాసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారు. భర్తీ చేసే పోస్టుల్లో 1,988 మంది స్టాఫ్ నర్సులు, 1,014 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 764 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 596 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు తదితరాలు ఉన్నాయి. రాష్ట్ర వైద్య, ఆరోగ్య సేవలు రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బీ) ద్వారా నియామక ప్రక్రియ జరుగుతుంది.

లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే సీపీఎం.. భువనగిరి అభ్యర్థిగా జహంగీర్

హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుకు దూరంగా ఉన్న సీపీఎం.. లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే వెళ్లాలని నిర్ణయించుకుంది. బుధవారం జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాదు.. భువనగిరి అభ్యర్థిగా జహంగీర్‌ను ప్రకటించిన సీపీఎం మిగతా స్థానాలకు త్వరలోనే అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని తెలిపింది.

టార్గెట్ కాంగ్రెస్!..

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేక ప్రచారం చేసేందుకు.. ఆరు గ్యారంటీలు, వాటి అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వపరంగా, కాంగ్రెస్ పార్టీపరంగా చేసిన ప్రకటనలనే బీజేపీ వినియోగించుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్లు, గ్యారంటీలు పేరిట తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందంటూ.. ప్రత్యేకంగా 'ప్రశ్నిస్తున్న తెలంగాణ..' పేరిట ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఇటీవలే ప్రారంభించింది. మహిళలు, విద్యార్థులు, యువత, రైతులు, వ్యవసాయ కూలీలు.. ఇలా వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలైన పింఛన్ల పెంపు, గొర్రెల పంపిణీ, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలు తీరును ప్రశ్నిస్తోంది. కాంగ్రెస్ గ్యారంటీల అమలు కోసం ఒత్తిడి చేస్తూ.. ఆయా పథకాల కింద లబ్ధి ఆశిస్తున్న వారిని సమీకరిస్తోంది. వారి ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా కార్యాచరణను అమలు చేయాలని నిర్ణయించింది. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో ఇప్పటికే 'ప్రశ్నిస్తున్న తెలంగాణ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనికి కొనసాగింపుగా 'ప్రశ్నిస్తున్న రైతు..' కార్యక్రమాన్ని కె.లక్ష్మణ్, బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే 'ప్రశ్నిస్తున్న మహిళ.. ప్రశ్నిస్తున్న నిరుద్యోగి.. ప్రశ్నిస్తున్న వ్యవసాయ కూలీ..' అంటూ కాంగ్రెస్ డిక్లరేషన్లు, గ్యారంటీలు, మేనిఫెస్టోలలో పొందుపరిచిన అంశాలను ఎత్తిచూపేలా ప్రణాళికలను బీజేపీ రూపొందించింది.

ఘాటు విమర్శలతో దాడి

తెలంగాణలో బీజేపీ 12 సీట్లు గెలవబోతోందని తమ సర్వేల్లో వెల్లడైందని హైదరాబాద్‌లో జరిగిన పార్టీ అంతర్గత భేటీలో అమిత్‌షా వెల్లడించారు. 12న ఎల్‌బీ స్టేడియంలో పోలింగ్ బూత్ కమిటీలు, ఆపై అధ్యక్షులతో నిర్వహించిన విజయ సంకల్ప సమ్మేళనంలో రైతులు, ఓబీసీలు, యువత, మహిళలు, పేదల అభ్యున్నతి గురించి కాంగ్రెస్‌కు ఏమాత్రం పట్టదంటూ విరుచుకుపడ్డారు. ఇక ఈనెల 4న ఆదిలాబాద్‌లో, 5న పటాన్‌చెరులో, 16న నాగర్‌కర్నూల్‌లో 18న జగిత్యాలలో జరిగిన సభల్లో ప్రసంగించిన ప్రధాని మోదీ కూడా.. కాంగ్రెస్ లక్ష్యంగా ఘాటు విమర్శలు చేశారు. "కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల మధ్య తెలంగాణ నలిగిపోయింది. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులతో దోపిడీకి పాల్పడితే.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ భూములు, ఇతర ఆస్తుల కైంకర్యానికి దిగుతోంది. తెలంగాణను మళ్లీ నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఐదేళ్లు చాలు.." అని ఆరోపణలు చేయడం గమనార్హం. అంతేకాదు దేశవ్యాప్తంగా బీజేపీని 400 సీట్లలో గెలిపిస్తే.. కాంగ్రెస్ పార్టీ ఇష్టానుసారం చేయ డం సాధ్యం కాదని, తెలంగాణలోని అన్ని ఎంపీ సీట్లలో బీజేపీ కమలం పువ్వును వికసించేలా చేయాలని కూడా పిలుపునిచ్చారు. బీజేపీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలం టూ ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో గత ఎన్నికలప్పుడు బీజేపీ ఓట్ల శాతాన్ని ప్రజలు రెండింతలు చేశారని.. ఈసారి డబుల్ డిజిట్‌లో ఎంపీ సీట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ నుంచి కనీసం పది ఎంపీ సీట్లను కచ్చితంగా గెలుచుకోవాలని రాష్ట్ర పార్టీకి బీజేపీ జాతీయ నాయకత్వం దిశానిర్దేశం చేసింది. అదనంగా మరో రెండు స్థానాల్లో గెలిచేలా కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించింది.

అమెరికాలో తెలుగు విద్యార్థి కిడ్నాప్

క్లీవ్‌ల్యాండ్ డ్రగ్స్ ముఠా పనేనా?

అమెరికాలో హైదరాబాద్ విద్యార్థి కిడ్నాప్ కలకలం

1200 డాలర్లు డిమాండ్ చేశారంటున్న కుటుంబం



అమెరికాలో చదువుతున్న భారతీయ విద్యార్థుల రక్షణకు సంబంధించి వరుస ఘటనలు ఆందోళన రేపు తున్నాయి. తాజాగా అమెరికాలో మాస్టర్స్ చదువుతున్నహైదరాబాద్‌కు చెందిన 25 ఏళ్ల అబ్దుల్ మహ్మద్ కిడ్నాప్ ఉదంతం కలకలం రేపుతోంది. క్లీవ్‌ల్యాండ్‌లో డ్రగ్స్ అమ్మే ముఠానే ఈ కిడ్నాప్‌కు పాల్పడినట్టు తెలుస్తోంది. క్లేవ్‌ల్యాండ్ యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ)లో మాస్టర్స్ డిగ్రీ చదువుతున్న అబ్దుల్ మహ్మద్ మార్చి 7 నుంచి ఆచూకీ లేకుండా పోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఇంతలో అయితే కిడ్నాపర్ల నుంచి డబ్బులుచెల్లించాల్సిందిగాలు గుర్తు తెలియని వ్యక్తులనుంచి ఫోన్ వచ్చిందని అబ్దుల్ తండ్రి మహ్మద్ సలీమ్ వెల్లడించారు. అబ్దుల్‌ను విడుదల చేయాలంటే 1,200 డాలర్లు డిమాండ్ చేశారని తెలిపారు. దీంతో వారు మార్చి 8న క్లీవ్‌ల్యాండ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే మార్చి 18న చికాగోలోని ఇండియన్ కౌన్సిల్ నుండి సహాయం కోరారు. మరోవైపు మార్చి 7న తన కొడుకుతో చివరిసారిగా మాట్లాడానని అంటూ అబ్దుల్ తల్లి అబేదా ఆవేదన వ్యక్తం చేశారు. తన బిడ్డ ఆచూకీ విషయంలో కేంద్రం జోక్యం చేసుకుని, క్షేమంగా తిరిగి వచ్చేలా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. క్లీవ్‌ల్యాండ్ పోలీసులు ప్రస్తుతం అబ్దుల్ అదృశ్యంపై విచారణ చేపట్టారు.

ప్రణీత్ రావు పిటిషన్.. తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

హైదరాబాద్: ట్యాపింగ్ కేసు నిందితుడు ప్రణీత్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. ప్రణీత్ రావు పిటిషన్‌పై వాదనలు ముగిసిన అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. అయితే హైకోర్టు ఆదేశాల మేరకు విచారణ సందర్భంగా వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ శోభన్ హాజరయ్యారు. హైకోర్టులో ప్రణీత్ రావు తరపు న్యాయవాది గంద్ర మోహన్ రావు వాదనలు వినిపించారు. 'ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రణీత్ రావును ఆక్రమంగా అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు వాస్తవ అంశాలను పరిగణలోకి తీసుకోకుండా పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 వరకు విచారిస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగాలి. కానీ అలా జరగడం లేదు. ప్రణీత్ రావుకు ప్రతి రోజు మెడికల్ చెకప్ చేయించాలి. కస్టడీలో దర్యాప్తు విషయాలు మీడియాకు చెపుతున్నారు.కస్టడీ ఇప్పటికే నాలుగు రోజులు అయ్యింది. పోలీస్ స్టేషన్‌లో నిద్ర పోవడానికి ఎలాంటి సౌకర్యాలు లేవు'అని న్యాయవాది గం?ద్ర మోహన్‌రావు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు వాదనలు వినిపించారు. '24 గంటలు ప్రణీత్ రావు ను పోలీస్ కస్టడీ లోకి నాంపల్లి కోర్టు అనుమతి ఇచ్చింది. పోలీస్ స్టేషన్ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి. మీడియా కు ఎలాంటి లీకులు ఇవ్వడం లేదు. ప్రణీత్ రావు అరెస్ట్ 13 మార్చిన మాత్రమే డీసీపీ ప్రెస్‌నోట్ ఇచ్చాడు. పోలీస్ అధికారులు మీడియాకు లీకులు ఇస్తారని చెప్పడం సరైంది కాదు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఈ కేసులో ఐవో అధికారిగా ఉన్నారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ చేస్తున్నాం. అడిషనల్ ఎస్పీ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యింది. అడిషనల్ ఎస్పీ రమేష్ ఎక్కడ కూడా ఈ కేసులో జోక్యం చేసుకోలేదు. ప్రణీత్ రావు బంధువులు అనుదీప్ అతని కౌన్సిల్ వాసుదేవన్ రోజు కలుస్తున్నారు. ఇంకా మూడు రోజులు ప్రణీత్ రావు పోలీస్ కస్టడీ ఉంది. దర్యాప్తు దశలో ఉన్న కేసులో ఇప్పుడు పిటిషన్ వెయ్యడం కరెక్ట్ కాదు. ప్రణీత్ రావు వేసిన పిటిషన్‌ను కొట్టివేయాలి'అని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు.

రైతులంటే ఎందుకింత చిన్నచూపు?

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. ఎకరానికి రూ.10 వేలు ఇస్తామని మోసం చేసిందని ఆరోపించారు. ఇప్పుడయినా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయకుండా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.25 వేల పరిహారం చెల్లించాలని కోరారు. ఎన్నికల కోడ్ వచ్చిందన్న కారణం చెప్పకుండా.. రైతులను ఆదుకునేందుకు ఎన్నికల కమిషన్‌తో మాట్లాడి సాయం చేయాలని సూచించారు. కాగా, ఈ ప్రభుత్వమైనా ఫసల్‌బీమాను అమలు చేస్తుందో.. లేదో చెప్పాలని కోరారు. కౌలు రైతులకు రూ.12 వేల సాయంపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్తంభం కూలి మృతిచెందిన ముస్తాబాద్‌కు చెందిన రైతు ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సిరిసిల్ల బీజేపీ ఇన్‌చార్జి రాణిరుద్రమ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి, పలువురు స్థానిక నేతలు బండి సంజయ్ వెంట ఉన్నారు.

వచ్చే నెలాఖరు కల్లా గురుకుల ప్రవేశ పరీక్షలు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

సీట్ల భర్తీ కోసం నిర్వహించిన పరీక్ష ఈసారి 1.5లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. అధికారులు వారి జవాబు పత్రాల మూల్యాంకనాన్ని కూడా మొదలుపెట్టారు. ఇక సొసైటీల వారీగా గురుకుల పాఠశాలల్లోని 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయడానికి వేర్వేరుగా నోటిఫికేషన్లు ఇచ్చి దరఖాస్తులు స్వీకరించారు. ఇటీవల బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకుల సొసైటీలు వీటికి పరీక్షలను నిర్వహించగా.. మైనార్టీ, జనరల్ గురుకుల సొసైటీలు వారంలోగా పరీక్షలు నిర్వహించనున్నాయి. ఇక గురుకుల జూనియర్ కాలేజీల్లో ఫస్టియర్ అడ్మిషన్ల అర్హత పరీక్షలు కూడా దాదాపు పూర్తికావొచ్చాయి. డిగ్రీ కాలేజీల్లో ఫస్టియర్ ప్రవేశాల పరీక్షను ఏప్రిల్ 28వ తేదీ నాటికి అన్ని సొసైటీలు పూర్తి చేయనున్నాయి. పీజీ కాలేజీల్లో ప్రవేశ పరీక్షలను కూడా వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు కసరత్తు చేస్తున్నాయి. వాటి ఫలితాలను మే నెలాఖరు నాటికి ప్రకటించాలని, జూన్ తొలివారం నుంచి 2024-25 విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభించాలని ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చాయి.

ఐదు సీట్లపై పీటముడి

మరో టికెట్ ఇవ్వకపోవచ్చని నేతలు చెబుతున్నారు.

మాదిగ వర్గానికే వరంగల్ టికెట్

రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎస్సీలకు రిజర్వు అయినవి మూడు ఉన్నాయి. వీటిలో నాగర్‌కర్నూల్, పెద్దపల్లి టికెట్లను మాల వర్గానికి చెందినవారికి సీఈసీ దాదాపు ఖరారు చేయడంతో.. వరంగల్‌కు మాదిగ వర్గానికి చెందిన అభ్యర్థిని ఎంపిక చేయాలని పార్టీ నిర్ణయించింది. పీసీసీ తరపున ఓ నేత పేరును సీఈసీకి ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. అయితే మరింత బలమైన అభ్యర్థి కోసం అధిష్ఠానం అన్వేషిస్తోంది. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నిజామాబాద్‌లో పోటీకి ఆసక్తి చూపుతున్నా.. ఆయనను కరీంనగర్ బరిలో దించాలనే చర్చ సాగుతోంది. ఆయన గతంలో ప్రాతినిధ్యం వహించిన జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నిజామాబాద్ లోక్‌సభ స్థానంలో పరిధిలో ఉండటంతో కరీంనగర్ ఎంపీ స్థానంపై ఆసక్తి కనబర్చడం లేదని తెలుస్తోంది. కరీంనగర్, నిజామాబాద్ స్థానాల్లో ఎవర్ని ఎక్కడ నిలపాలనేది తేలక ఈ రెండింటిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని సమాచారం. ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ కూడా బీసీ కోటాలో నిజామాబాద్ ఎంపీ టికెట్ అడుగుతున్నట్లు తాజా సమాచారం. లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ టికెట్ ఇస్తామని ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డికి పార్టీ హామీ ఇచ్చినందువల్ల ఆయన పేరునే ఖరారు చేస్తారా లేక జీవన్‌రెడ్డిని గాని, మరొకర్ని గాని సీఈసీ ఎంపిక చేస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. మెదక్ టికెట్‌ను బీసీ వర్గానికే ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. కానీ బలమైన అభ్యర్థి ఎవరనేది ఇంకా తేలలేదు.

నాగర్‌కర్నూల్ టికెట్ నాకే ఇవ్వండి

సోనియాగాంధీకి సంపత్ లేఖ

హైదరాబాద్: నాగర్‌కర్నూల్ లోక్‌సభ టికెట్‌ను తనకే కేటాయించాలని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీకి లేఖ రాశారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వాడినని.. అక్కడి నుంచి కచ్చితంగా గెలిచే అవకాశాలున్నాయని సంపత్ తన లేఖలో పేర్కొన్నారు. కానీ, ఖమ్మం, ఏఐసీసీ నాయకులు కొందరు కలిసిపోయి, వాస్తవాలను తొక్కిపెట్టి.. మాల వర్గానికి చెందిన మల్లు రవి పేరును ప్రతిపాదించారని తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మల్లు రవి సోదరుడని చెప్పారు. ఖమ్మం జిల్లాకు చెందిన మరో మంత్రి సోదరుడికి ఖమ్మం లోక్‌సభ టికెట్ ఇవ్వడం కోసం.. అందరూ కలిసి వాస్తవాలను తొక్కిపెట్టి తనలాంటి కష్టపడి పనిచేసే కార్యకర్తకు అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

రైల్వే డిగ్రీ కళాశాలలో ఘనంగా 47వ వార్షికోత్సవ సంబరాలు

RAILWAY DEGREE COLLEGE

సికింద్రాబాద్, మార్చ్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): తార్నాక లోని రైల్వే డిగ్రీ కళాశాలలో బుధవారం రోజు కళాశాల 47వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్, రైల్వే కళాశాల ఛైర్మన్ కిషోర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కిషోర్ బాబు మాట్లాడుతూ.. రైల్వే డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులు విద్యతో పాటు, క్రీడలలో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని, వారిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ భాష్యం కళాశాలను మంచిగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ బంగారు పతకాలు, పుస్తకాలు, సర్టిఫికెట్లు ప్రధానం చేశి విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ భాష్యం మాట్లాడుతూ తొందర్లోనే రైల్వే డిగ్రీ కళాశాలలో బాస్కెట్బాల్ కోర్టును ఏర్పరుస్తున్నామని, తమ కళాశాల విద్యార్థులు ఎన్నో జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందారని వారిని అభినందించారు. ప్రతి సంవత్సరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రైల్వే మహిళా అసోసియేషన్ ద్వారా పుస్తకాలు బహుమతులు అందిస్తున్నామని తెలిపారు. మరియు 90 సంవత్సరాల వయసు గల కల్నల్ నగేష్ చంద్రగుప్త అమెరికాలో స్థిరపడి అక్కడినుంచే మా యొక్క కళాశాలకు రెండు సంవత్సరాల్లో 8 లక్షల 75000 వేల రూపాయలు పిల్లల ఫీజుల నిమిత్తం మరియు ఇతరత్రా కళాశాల ఉపయోగానికై కానుకగా ఆర్వో వాటర్ ప్యూరి ఫయర్ ను కళాశాలకు సమకూర్చారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. నగేష్ చంద్రగుప్త ఆయన భార్య దివంగత మాధురి యొక్క జ్ఞాపకార్థం మాధురి సేవా ఫండ్ ని, ట్రై సర్వీసెస్ ఎక్స్ సర్వీస్మెన్ ఫౌండేషన్ ద్వారా అందించారని తెలిపారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల సిబ్బందికి విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పోషణ లోపం ఏ ఒక్కరిలో ఉండదు

చిరుధాన్యాలు తీసుకోవాలి ఆరోగ్యంగా ఉండాలి

చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సునంద

సికింద్రాబాద్ మార్చ్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): పోషణ లోపం ఏ ఒక్కరిలోనూ కనిపించకూడదని చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సునంద అన్నారు. పోషక పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం రాంనగర్ అడిక్మేట్ లోని అంగన్వాడి సెంటర్ లో పిల్లల తల్లులు, అంగన్వాడి టీచర్లకు పోషక విలువలపై సూపర్వైజర్ కవిత అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ సునంద హాజరై మాట్లాడుతూ అన్నం పప్పు కి పరిమితం కాకుండా చిరుధాన్యాలను ఉపయోగించాలని సూచించారు. చిరుధాన్యాల్లో పోషకాలు అధికంగా ఉంటాయని దీనితో ఆరోగ్యం శరీరం ఫిట్ గా ఉంటుందని తెలిపారు. ప్రతిరోజు చిన్నపిల్లలు తల్లులు ఎక్కువగా చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని చెప్పారు. అనేక జబ్బులు రక్తహీనత వల్లనే వస్తున్నాయని ప్రజలు పోషక ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అప్పుడే రాష్ట్రం దేశం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతాఫల్మండి సూపర్వైజర్ జాహ్నవి, సంధ్య, అనురాధ, కౌసల్య, అనూష, రాధ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తవ్వకాలపై స్పెషల్ డ్రైవ్

అక్రమార్కులను సహించేది లేదు. ఏసిపి కెపివి రాజ్

ఇబ్రహీంపట్నం: మార్చి20 (వాయిస్ టుడే) ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతుండడంతో ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజ్ దృష్టికి రావడంతో, ఆయన ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నాలుగు మట్టి లారీలను పట్టుకున్నారు. మంచాలు మండల పరిధి జాపాల గ్రామంలో అక్రమంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. ఎటువంటి అనుమతులు తీసుకోకుండా, మైనింగ్, రెవెన్యూ అధికారుల కళ్లుగప్పి రాత్రి వేళలో కొందరు అక్రమార్కులు ఇష్టానుసారంగా మట్టి టిప్పర్ లారీలను నడుపుతున్నారు. ఇట్టి విషయంపై విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు అక్రమార్కులపై నిఘా పెట్టి నాలుగు టిప్పర్లను పట్టుకోవడం జరిగింది. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు టిప్పర్లను, జాపాల నుండి ఇబ్రహీంపట్నం తరలిస్తుండగా పట్టుకున్నారు. బుధవారం పోలీసులు ఆయా మండలాల రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో, ఇట్టి మట్టి లారీలను వాళ్ళ ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి వాటిని సహించేది లేదని తెలిపిన ఎమ్మార్వోలు.

అక్రమంగా వేస్తున్న బోర్లను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

జూబ్లీహిల్స్ మార్చ్ 20 (వాయిస్ టుడే): ఖైరతాబాద్ ఎమ్మార్వో నయీముద్దీన్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ బోర్లు సీజ్ చేశారు ..రహమత్ నగర్ డివిజన్లోని మూడు బోర్లు మరియు బోరబండ సైత్రీ కాలనీలోని నాలుగు బోర్లు మరియు స్వరాజనగర్ లోని ఒక బోరు మొత్తం 8 బోర్లను సీజ్ రెవెన్యూ అధికారులు

ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఘనంగా ఈటెల పుట్టినరోజు సంబరాలు

సికింద్రాబాద్, మార్చ్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద మాజీ మంత్రి ఈటెల రాజేందర్ పుట్టినరోజు వేడుకలను తెలంగాణ ముదిరాజ్ కోలి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ముదిరాజ్ కోలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీగారి ఆంజనేయులు హాజరై కేక్ కట్ చేసి ఈటెల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని అణగారిన వర్గాల కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు ఈటెల రాజేందర్ అని, తెలంగాణ ప్రజల ఆశా కిరణం, జనహితమే తన అభిమతంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఈటెల రాజేందర్ అని, అన్నా అంటే నేనున్నా అని పలికే మహానేత ఈటెల రాజేందర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి గారి ఆంజనేయులు ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిడి భీమ్సేన్ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, ఓయ్ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్, వీరేష్, రాజు, రమేష్, రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ ముదిరాజ్, నేతకాని అంజి, సురేష్, వెంకటేష్ ముదిరాజ్, అడ్వకేట్ రామకృష్ణ, గణేష్, వివిధ సంఘాల నాయకులు విద్యార్థులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లో లాప్టాప్లను దొంగిలిస్తున్న వ్యక్తి అరెస్ట్

TELANGANA STATE
POLICE

సికింద్రాబాద్, మార్చ్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల నుండి ల్యాప్ టాప్ లు అపహరిస్తున్న వ్యక్తిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుండి 7 లక్షల విలువైన 10 ల్యాప్ టాప్ లు, సెల్ ఫోన్, ద్వి చక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే డి ఎస్పీ జావేద్ తెలిపారు. పోలీసులు వివరాల ప్రకారం బెంగుళూరు కు చెందిన శ్రీశైల భోసాగి హైదరాబాద్ లో నివాసం ఉంటూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ల్యాప్ టాప్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. గతంలో టెక్ మహేంద్ర లో అసోసియేట్ గా పని చేసిన భోసాగి సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో రైల్వే స్టేషన్ లో ల్యాప్ టాప్ లు చోరీ చేస్తున్నట్టు గా పోలీసులు తెలిపారు. రైల్వే స్టేషన్ లో వేచి ఉన్న ప్రయాణికులను, ఏ సి కోచ్ లలో ప్రయాణిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని ల్యాప్ టాప్ నమూనా తో ఉన్న బ్యాగ్ ను పెట్టి ల్యాప్ టాప్ బ్యాగులను దింగిలిస్తున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అభివృద్ధి నిర్మాణ పనుల పేరుతో లక్షల దోపిడీ

కూకట్పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లిబీమార్చి 20(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లో మేఘా ఇంజనీరింగ్ నిర్మాణాలన్నీ నాణ్యత లోపంతో తయారైనవేనని కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టులు కూడా అలాగే కట్టారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజ మెత్తారు. స్థానిక కాముని చెరువు వద్ద నిర్మిస్తున్న ఎస్టీపి పైప్ లైన్ పూర్తి నాణ్యత లోపంతో నిర్మాణం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు హామీల్లో ఇప్పటికే ఐదు హామీలు అమలు చేశామని, ఆరవ పథకం కూడా త్వరలోనే అమలు చేస్తామని పేర్కొన్నారు, గత 10 సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎమ్మెల్యే స్థాని కార్పొరేటర్లు చెరువులు కుంటలు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ తో పాటు ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జా చేసి కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. ఈ కబ్జాలన్నిటిపై చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ దృష్టికి ప్రభుత్వ సలహాదారు వేం సురేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి తగిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బుధవారం కూకట్ పల్లి నియోజక వర్గ%శీ% బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని సేవాలాల్ నగర్, రాఘవేంద్ర నగర్లలో బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. బస్తీల్లో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జీవో నెంబర్ 58, 59 ద్వారా పేదలు నివసిస్తున్న ఇండ్లను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రయత్నిస్తా మన్నారు. అదే విధంగా కొత్త రేషన్ కార్డులను జారీ చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఆయన ప్రజలను కార్యకర్త లను కోరారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, గొట్టుముక్కల వెంకట్రావు, తూము వేణు, నాగిరెడ్డి, శేరి సతీష్ రెడ్డి, గోపిశెట్టి దినేష్ కుమార్, ప్రతాప్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, ప్రవీణ్, మేకల రమేష్, మహిళ నాయకురాలు పుష్పా రెడ్డి, జ్యోతి, రేష్మ, కృష్ణవేణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదినం వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన కంటోన్మెంట్ బిజెపి నాయకులు

కంటోన్మెంట్, మార్చ్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) మల్కాజ్ గిరి లోక్ సభ బిజెపి అభ్యర్థి , హుజూరాబాద్ మాజీ శాసన సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా బుధవారం కంటోన్మెంట్ బిజెపి నాయకులు వారి నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ జే.రామకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ ని కలిసి వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. అలాగే ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మరియు లోక్ సభ ఎన్నికల సందర్భంగా చేపట్టే కార్యక్రమాల గురించి కంటోన్మెంట్ బిజెపి నాయకులు వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఈకార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ జే. రామకృష్ణ, రాష్ట్ర నాయకులు బి. న్ . శ్రీనివాస్, పర్శురాం మరియు వార్డ్ అధ్యక్షులు శంకర్, అశోక్, కనకరాజు,అరుణ్,రాజ మల్లేష్,విజయ్ యాదవ్,అజయ్ కుమార్ గౌడ్, ప్రశాంత్,కిరణ్, మరియు వీరవర్ధన్ గౌడ్ లు తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ దళిత జర్నలిస్టు ఫోరం డైరీ ఆవిష్కరణ

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ చేతుల మీదుగా.

కంటోన్మెంట్: మార్చి 20 (వాయిస్ టుడే ప్రతినిధి) నూతన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన, నగరిగారి ప్రీతమ్ చేతుల మీదుగా దళిత జర్నలిస్టు ఫోరం డైరీ ఆవిష్కరణ చేయడం జరిగిందని, దళితు జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ తెలిపారు. అనంతరం డైరీని బహుకరించడం జరిగిందాని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రీతమ్ మాట్లాడుతూ... దళిత జర్నలిస్టు ఫోరం డైరీని రూపొందించిన రాష్ట్ర కమిటీకి అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాంబవ న్యూస్ సీఈవో, మహా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ముత్యాపాగా నర్సింగ్ రావు, అశోక్, శ్రీనివాసులు, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

గౌడ హాస్టల్ భవన నిర్మాణానికి ధాతగా నిలిచిన బద్దం ధనుంజయ్ గౌడ్ ని సన్మానించిన

గౌడ హాస్టల్ అధ్యక్షులు మోతే చక్రవర్తి గౌడ్

అంబర్ పేట:- 20 మార్చ్ 2024(వాయిస్ టూ డే) ఉప్పల్ బగాయత్ లోనీ గౌడ హాస్టల్ భావన నిర్మాణానికి విరాళం అందజేసిన. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ను గౌడ హాస్టల్ అధ్యక్షులు మోతే చక్రవర్తి గౌడ్ నాగోల్ లో బద్దం ధనుంజయ్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోతే చక్రవర్తి గౌడ్ మాట్లాడుతూ బద్దం ధనుంజయ్ గౌడ్ రాష్ట్ర గౌడ సంఘం అభివృద్ధికి నిరంతరం సేవలు అందిస్తూ. గౌడ సామాజిక వర్గానికి అండదండలుగా ఉంటూ. గౌడ సామాజిక వర్గం బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తు. నాగోల్ లోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తూ తన సేవలను అందిస్తున్న బద్దం ధనుంజయ్ గౌడ్ ని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు. సుర్వి భీష్మ గౌడ్, లింగాల నాగేశ్వరరావు గౌడ్, సిద్దు గౌడ్, నాగోల్ గౌడ సంఘం నాయకులు గౌడ్ హాస్టల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

"క్రీమి వాఫిల్స్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మార్చి 20) - 125- గాజుల రామారం డివిజన్ లోని మల్లా రెడ్డి నగర్ నందు ప్రధాన రహదారిలో వినయ్ కృష్ణ కుమారి ల అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీమి వాఫిల్స్" ను బుధవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ సరికొత్త రుచులను వినియోగదారులకు అందిస్తూ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, చిన్న చౌదరి, సింగారం మల్లేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు

ఇబ్రహీంపట్నం: మార్చి20 (వాయిస్ టుడే) ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం, సాహెబ్ గూడా, మంగల్ పల్లి, ఎలిమినేడు గ్రామాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు బెల్ట్ షాపులపై దాడి చేసి నాలుగు గ్రామాలలో సుమారు 30 లీటర్ల మధ్యాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై మారయ్య తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, నగేష్, శంకర్ పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

సాగర్ రహదారిపై ముమ్మర తనిఖీలు: ఆర్డీవో అనంతరెడ్డి

ఇబ్రహీంపట్నం: మార్చి20 (వాయిస్ టుడే) పార్లమెంట్ ఎన్నికల వేళ ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బుధవారం మంచాల మండలం ఆగపల్లి గ్రామంలో సాగర్ రహదారిపై అక్రమంగా నగదు, మద్యం లాంటివి తరలిస్తున్నారని సమాచారంతో ముమ్మరంగా వాహన తనిఖీలు చేయడం జరిగింది. ఎన్నికల వేళ ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని, అక్రమాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఆర్డిఓ అనంతరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

ఈటెల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ బీజేపీ నాయకులు

వాయిస్ టుడే న్యూస్, మార్చి 20 మేడిపల్లి : వచ్చే సంవత్సరంలో ఈటెల రాజేందర్ లోక్ సభ సభ్యుడిగా జన్మదినం జరుపుకోవాలని బీజేపీ నాయకులు ఆకాంక్షించారు, ఈ సందర్భంగా జన్మదినం జరుపుకుంటున్న మాజీ మంత్రి బీజేపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ కి పీర్జాదిగూడ బీజేపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు వచ్చే సంవత్సరం మల్కాజ్గిరి లోక్ సభ సభ్యుడిగా జన్మదినం జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేసారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఏనుగు సుదర్శన్ రెడ్డి, పిర్జాదిగుడా కార్పొరేషన్ అధ్యక్షుడు నమిలికొండ అనిల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చిత్తరంజన్ రెడ్డి, సంకీర్తరావు తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన పిర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్, మర్చి 20 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏంపల్ల అనంత రెడ్డి,నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండారి రవీందర్, జావీద్ ఖాన్, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలన చూసి బీజేపీ, బీఆర్ఎస్‌లు ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

గాంధీ భవన్ నుండి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిది):కాంగ్రెస్ పాలన చూసి బీజేపీ, బీఅర్ఎస్ లు ఓర్వలేక పోతున్నాయని,బీసీలు తల దించుకునేలా ఈటల రాజెందర్ మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మల్కాజిగిరిలో ఈటల గెలవడానికి బీజేపీ బీఅర్ఎస్ తో చీకటి ఒప్పందం చేసుకుందని,రేవంత్ రెడ్డి పై ఈటల రాజెందర్ చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలని,ఈటల గెలవడానికి మల్కాజీ గిరిలో బీ అర్ ఎస్ డమ్మీ అభ్యర్థిని నిలబెట్టిందన్నారు. ఈటల గెలుపుకోసం కెసిఆర్ తురుము ఖాన్ అంటూ పొగుడుతున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసింది బీజేపీ, బీఅర్ఎస్ లు కాదా అని,ఫోన్ ట్యాపింగ్ లకు కాంగ్రెస్ వ్యతిరేకమని,ఫోన్ ట్యాపింగ్ ల సంస్కృతి బీజేపీ, బీఅర్ఎస్ పార్టీలది.. మా పార్టీ సంస్కృతి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను బీజేపీ, బీఅర్ఎస్ లు జీర్ణించుకోలేకపోతున్నాయని,మల్కాజిగిరిలో బీజేపీ, బీఅర్ఎస్ లు చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు.

బీజేపీ, బీఅర్ఎస్ లు చౌక బారు రాజకీయాలు మానుకోవాలి. రాష్ట్రంలో బీజేపీ, బీఅర్ఎస్ లకు డిపాజిట్లు కూడా రావని, మత చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తోందన్నారు. బీజేపీ, బీఅర్ఎస్ ల చీకటి ఒప్పందాలు ప్రజలు చూస్తున్నారు. రేవంత్ రెడ్డిపై చిల్లర మల్లర వాఖ్యలు చేస్తున్నారని,గతంలో గడీల పాలన ఉంటే నేడు ప్రజా పాలన కొనసాగుతోందన్నారు. ప్రజా పాలన చూసి మిగితా పార్టీ వాళ్ళు కాంగ్రెస్ లోకి వస్తున్నారు. ఎంపీ ఎలక్షన్ తరువాత బీజేపీ, బీఅర్ ఎస్ కాళీ అవుతుందని,సర్వేల ఆధారంగానే అధిష్టానం టికెట్ల కేటాయింపు చేస్తుందన్నారు. రాష్ట్ర సంపద కొల్లగొట్టి దేశంలో ఏ ముఖ్యమంత్రి సంపాదించనంత సంపద కెసిఆర్ కూడగట్టుకున్నారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి అయిన ప్రత్యేక చాపర్ కొన్నారా..? వంద కోట్లతో కెసిఆర్ చాపర్ ఎట్లా కొన్నారు..? కార్పొరేషన్ పదవులలో బీసీలకు ఎలాంటి అన్యాయం జరగలేదు. అన్ని సామాజిక వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.

మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అభినందించిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అభినందించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,ఎమ్మెల్యే వివేకానంద లు ఉన్నారు. ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ని,ఎమ్మెల్యే వివేకానంద ని మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం రోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో ఎన్నికల విషయంపై చర్చించారు. అందుకు స్పందించిన వారు రాగిడి లక్ష్మారెడ్డి విజయానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం భుమిపూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- కాప్రా,తిరుమల శివపురి కాలనీ శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం లో భుమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భుమిపూజ కార్యక్రమం లో పాల్గోన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్ శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం కమిటీ సభ్యులు చంద్రశేకర్ రావు ,సుమన్ యాగంటి ,రాంగోపాల్ రెడ్డి ,రాజ బురడి ,గణేష్ గిరి ,రేవంత్ రాగం ,బిట్ల రమేష్ ,సుజిత్ బిల్లం ,సురేష్ భలేరావు,వెంకటి రవి కుమార్, బాల భాస్కర్‌రావు ,యోగానంద్,నాగేంద్రనాథ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్లోని శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. మహా సామ్రాజ పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్సం శ్రీనివాస్,ఆకుల మహేందర్ ,కిషోర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

కెనాల్లో దూకిన యువకుడు.. కాపాడిన స్థానికులు

హనుమకొండ 20 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో చింతగట్టు కెనాల్ వద్ద ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేయగా స్థానికులు కాపాడారు. కుమార్ పల్లి కి చెందిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకోవాలని బ్రిడ్జి మీద నుంచి కెనాల్ కాలువలో దూకాడు. గమనించిన స్థానికులు వెంటనే నీటిలో దూకి మునిగిపోతున్న వ్యక్తిని కాపాడి బయటకు తీసుకువచ్చారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకొని ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్లోని శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. మహా సామ్రాజ పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ కార్పొరేటర్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్:పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల్ల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కు విశేష విశేష స్పందన లభిస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజా దర్బార్ కు విచ్చేసి తమ సమస్యలు చెప్పుకుంటున్నట్టుగా తెలిపారు. ఉప్పల్లోని పరమేశ్వర్ రెడ్డి నివాసంలో బుధవారం జరిగిన ప్రజా దర్బార్ కు కాప్రా, ఏఎస్ రావు నగర్, చర్లపల్లి, నాచారం, మల్లాపూర్, హౌసింగ్ బోర్డ్, హబ్సిగూడ, రామంతపూర్, చిలుకానగర్, ఉప్పల్ డివిజన్ల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలతో పాటు ఇతర అన్ని రకాల సమస్యలను ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటున్నారు.

నిబంధనల పరంగానే నగదు లావాదేవీలు ఉండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ 20 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని బుధవారం సాయంత్రం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ బ్యాంకర్లతో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనల మేరకు నగదు లావాదేవీల నిర్వహణ ఉండాలని బ్యాంకర్లకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. 50వేల రూపాయలకు మించి నగదును తీసుకునే ఖాతాదారులకు సూచనలు చేయాలని పేర్కొన్నారు. బ్యాంకు శాఖల మధ్య జరిగే నగదు రవాణా ఎన్నికల నిబంధనల మేరకు తూచా తప్పకుండా పాటించాలి అన్నారు. అనుమానాస్పద లావాదేవీల పై బ్యాంకర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాంటి లావాదేవీలను జిల్లా ఎన్నికల అధికారికి నివేదించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే బ్యాంకర్లు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బ్యాంకర్లు ఓటరు గుర్తింపు కార్డులను పొంది పోస్టల్ బ్యాలెట్కు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకర్లు బ్యాంకులకు నగదు తరలించేటప్పుడు, తీసుకువచ్చేటప్పుడు నిబంధనలు తప్పకుండా పాటించాలని అన్నారు. నగదు తరలింపు గురించి వాహనాల నంబర్లతో పాటు ఎంత నగదు తరలిస్తున్నారనే సమాచారాన్ని సీ-విజిల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. జిల్లా పరిధిలో, ఇతర జిల్లాలకు నగదు ను తరలించేటప్పుడు అందుకు సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, డిఆర్వో వై.వి. గణేష్, ఎస్బిఐ, యూబీఐ, ఏపీజీవీబీ, కెనరా, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోంది

యువతకు ఉద్యోగాలు ఇవ్వక మోసం చేసింది

రాయికల్, మార్చి20(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని స్థానిక కాంగ్రేస్ పార్టీ నాయకులు నివాసంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మీడియా ప్రెస్ మీట్ నిర్వహించారు ,ఇట్టి సందర్భంగా అయన మాట్లాడుతు మోడీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను దుయ్యాబట్టారు,గతంలో పది సంవత్సరాలు అధికారంలో యుపిఎ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసింది ముఖ్యంగా వ్యవసాయ రంగం అభివృద్ధికి అనేక రూపకల్పనలు చేశామని రైతులకు వ్యవసాయ కూలీలలకు అండగా నిలిచినమని ,వరిధాన్యం తో పాటు వ్యవసాయ నిత్యావసర సరులకు మద్దతు ధర కల్పించామని రైతుపై ఉత్పత్తి భారం పెరుగకుండ రుణామపి చేశామని యుపిఎ దిగిపోయినాటికి కనీస మద్దతు ధర వరిధాన్యానికి 1300 రూపాయలు ప్రస్తుతం 2200 ఉందని పదేళ్లలో ఈ ధర తక్కువే అని అన్నారు.

రైతులకు రుణామాపి చేస్తే సోమరి పోతులు అంటున్న బిజెపి నాన్ ప్రోడాక్టవిటీ అకౌంట్ క్రింద లక్షల కోట్లరూపాయాలు ఎలా మాపి చేస్తారని ప్రశ్నించారు రైతాంగ ఉద్యమకారుడు చరణ్ సింగ్ ,రూపకర్త స్వామినాథన్ పేర్లు చెప్పుకుని కేంద్రం తమ ఆలోచన విధానంను ఆచరించడం లేదని నియంతృత్వంతో వ్యవహరిస్తోంది అని,రైతులకోసం యుపిఎ లో రైతూ కూలీలా ఉపాధి కల్పనకోసం ఉపాధిహామీ చట్టం తెచ్చమని ,ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి కేటాయించే బడ్జెట్ శాతాన్ని తగ్గిస్తుంది అని పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని జోవో ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విధివినాలు ఏర్పాటు చెయ్యలేదని బోర్డు లేదని మోడీ రైతుల పట్ల చూస్తున్న చులకన అర్థం అవుతుందని 1920 సంవత్సరం లో 50వెయ్యిలా ఎకరాలలో పసుపు పండిస్తూ ఉంటే పన్నెండు వెయ్యిల ఏకరాలు మాత్రమే అని అయినా మద్దతు ధర పట్ల స్పష్టత లేదని ఇదేం వ్యవహారమో అర్థం కావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చక్కర కర్మాగారం పునరుద్ధరణకోసం కమిటీ వేశామని సంవత్సరంలోపు చక్కర కర్మాగారం ప్రారంభిస్తామని అన్నారు గతంలో తెదాపా హయాంలో చక్కర కర్మాగారం ప్రెవేట్ పరం చేసింది బిజెపి ప్రభుత్వమే అని మరిచిపోవద్దని అన్నారు.

యువతను మోసం చేసిన కేంద్రం

కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేసిందిఅని యువత తల్లితండ్రులకు భారంగా చదువుకుని నిరుద్యోగులు మారినారు అని యువత ఉపాధికల్పనకు కాంగ్రెస్ గతంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని,ఉద్యోగాలు వచ్చాయని, ఎయిర్ ఇంద్రస్టి రోడ్లు ఇలా అన్ని ప్రబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారని వ్యవసాయ నిత్యావసరా ధరలు అమాంతం పెంచిన మోడీ ఆరు గ్యారెంటీలపై మాట్లాడతున్నారని అయన గుర్తు ఉంచుకోవలసింది వందరోజులలో ఆరు ప్రధాన హామీల అమలు చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తుఉంచుకోవాలని హితబోధ చేశారు.

మండలానికి అభివృద్ధి నిధులు

గతంలో జిల్లా వ్యాప్తంగా మూత పడ్డ సురక్షిత మంచి నీరు ఫిల్టర్ బెడ్ మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేపించమని రాయికల్ మరియు రామాజీపేట్ చెరువు అనుసంధానంగా ఫిల్టర్ బెడ్ కు నాలుగు కోట్ల తొంబై ఏడు లక్షలు మంజూరు అయ్యాయి అని రాయికల్ పట్టణంలోని కుమ్మరి పల్లి వ్యవసాయ రెవెన్యూ పరిధి గల తుర్కసి కాలనీ వరకు రోడ్డు నిర్మాణం కు 2.70 కోట్లు రాయికల్ జూనియర్ కళాశాల నుండి ఇటిక్యాల వడ్డెర కాలనీ వరకు 1,30కోట్ల రూపాయలు మంజూరు చేశామని అన్నారు.

జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి20) త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు . బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపిడివో, ఎంపీవో, పంచాయతీ సెక్రటరీలు మరియు ఆర్డ బ్ల్యుఎస్ ఇంజినీర్లతో తాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జలాశ యాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందు ముందు ఏ ఏ ప్రాంతాల్లో ఎంత మేర నీటి లభ్యత ఉంటుందో, ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాలన్నారు. బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ లు చేయాలని, ప్రయివేటు బావులు, నీటి వన రులు లీజుకు తీసుకోనుట చేయాలని అన్నారు. నీటి వనరులు ఉన్న గ్రామాల్లో సరిపోను ఉన్నది లేనిది చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా విషయమై మంజూరు పనులు యుద్ధప్రా తిపదికన పూర్తి చేయాలన్నారు. బోర్ వెల్ ఆపరేటర్లు అనుమతి లేకుండా ప్రయివేటు బోర్లు వేస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రొత్త బోర్ల మంజూరు విషయమై నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆమె అన్నారు. గత సంవ త్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయా లని అన్నారు. త్రాగునీటి ట్యాంక్ పరిశుభ్రత పూర్తి బాధ్యత పంచాయతీ సెక్రటరీలదే అని ఆమె తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని ఆదేశించారు. జిల్లాలో 350 ఇంకుడు గుంతలు మంజూరు చేసినప్పటికి ఇప్పటివరకు పూర్తి కాకపోవడం పై అసహనము వ్యక్తం చేసారు. వారం రోజులలో అన్ని పూర్తి చేసి నివేదిక సమర్పించాలి అని ఆమె ఎంపీడీఓ లని ఆదేశించారు.త్రాగునీటి ఎద్దడి కల్గకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, ఇంచార్జ్ డిపిఓ సుధీర్ కుమార్, అన్ని మండలాల మిషన్ భగీరథ డి ఈ లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు మరియు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

రానూ నాయక్ స్ఫూర్తితో గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

– భీమా సాహెబ్,
గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు



కరీంనగర్ టౌన్, మార్చి 20(వాయిస్ టుడే): రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుందాం, కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కామ్రేడ్ రానూ నాయక్ స్ఫూర్తితో ఉద్యమించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమా సాహెబ్ పిలుపునిచ్చారు. తాను నాయక్ 74వ వర్ధంతిని కరీంనగర్లో నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా భీమా సాహెబ్ మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశానికే ఆదర్శమని అన్నారు. జనగామ ప్రాంతంలో ఆంధ్ర మహాసభ నాయకత్వంలో కమ్యూనిస్టులు రాకముందే ఆ ప్రాంతంలో దొరలు భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా లంబాడి గిరిజనులు పోరాడారని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల అండతో విసునూరు రామచంద్రారెడ్డి దొరల ఆగడాలపై విరోచితంగా పోరాడటంలో రానూ నాయక్ ఆరుగురు అన్నదమ్ములు కీలక పాత్ర పోషించారన్నారు. పటేల్ సైన్యాలు పారిపోయిన దొరలను వెంటబెట్టుకొని తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న వేలాదిమంది పోరాట వీరులను చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ద్రోహులు ఇచ్చిన సమాచారంతో పటేల్ సైన్యం రానూ నాయక్ ను బంధించి దళాల నాయకులు ఆచూకీ చెప్పాలని ఎంత హింసించినా చెప్పకపోవడంతో అతని ధైర్య సాహసాలను చూసి సైన్యం చంపకుండా వదిలివేశారని అన్నారు. అక్కడే కాచుకుని కూర్చున్న కటారి నర్సింగ్ రావు దొర, అతని గుండాలు రానూ నాయక్ ను బండి చక్రానికి కట్టి శరీరం ముక్కలయ్యేదాకా ఈడిపించి చంపి వేయడం బాధాకరమని అన్నారు. మతాలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్ లు వక్రీకరించి ఓట్ల రాజకీయానికి పాల్పడుతున్నారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఆదివాసీ గిరిజన తెగల మనుగడ ప్రమాదకరములో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని గిరిజన హక్కులు, చట్టాలపై గతంలో ఎన్నడూ లేనివిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడిని తీవ్రతరం చేసిందన్నారు. ఆదిమ కాలం నుండి గిరిజన తెగలు కొనసాగిస్తూ వస్తున్న ఆహారాలవాట్లు, సంస్కృతి, ఆచారాలపై ఆధిపత్య మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది హైందవీకరించే ప్రయత్నం చేసిందన్నారు. గో గుండాల పేరుతో మూక దాడులు చేస్తూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో గిరిజనులపై దాడులు, హత్యలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేసినా వారిని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.రాజ్యాంగంలోని ఐదు, ఆరు షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనులకు ఉన్న హక్కులను కాలరాస్తూ గిరిజనేతరులకు భూమిపై హక్కులు కల్పించేందుకు గిరిజన చట్టాలను రద్దుచేసిందుకు సిద్ధపడిందన్నారు. 1/70, పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టం2006 ను సైతం కాలరాస్తూ అడవులు, అటవీ సంపాదను అంబానీ ఆదానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెడుతూ అటవీ సంరక్షణ నియమాలు 2023 పేరుతో నూతన చట్టాన్ని చేయడం గిరిజనుల్లో తీవ్ర ఆందోళన, అభద్రతాభావానికి గురవుతున్నారని అన్నారు. ఒక దేశం ఒకే చట్టం ఉండాలనే పేరుతో స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో గిరిజనులు పోరాడి సాధించుకున్న రాజ్యాంగ హక్కులను కేంద్ర బిజెపి ప్రభుత్వం కాలరాసేందుకు పూనుకున్నది. బీజేపీ మూడోసారి అధికారంలో వస్తే రాజ్యాంగాన్ని రద్దుచేసి ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు ఎటువంటి హక్కులు లేని మనువాద రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. రిజర్వేషన్లు క్రమంగా నిర్వీర్యం చేస్తూ రద్దు చేయాలనే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగం సంస్థలను కార్పోరేట్లకు కట్టబెడుతుందన్నారు. ఈ తరుణంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ దానికి మద్దతునిస్తున్న పార్టీలను ఓడించాల్సిన బాధ్యత గిరిజన తెగలపై ఉన్నదని విజ్ఞప్తి చేశారు. ఒక దేశం ఒకే చట్టం అనే పేరుతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం గిరిజనులకు కల్పించిన రాజ్యాంగ హక్కులు, చట్టాలను కాలం రాయడాన్ని విరమించుకోవాలి.గిరిజన హక్కులను కాలరాస్తూ అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023ను ఉపసంహరించుకోవాలి అన్నారు. రాజ్యాంగంలోని ఐదు, ఆరు షెడ్యూల్ ప్రాంతాల్లో బీజేపీ పాలిత రాష్ట్రాలు గిరిజనేతరులకు భూమిపై హక్కులు కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. –తెలంగాణలో గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టిన బిజెపి పార్లమెంట్ సభ్యుడు సోయం బాబురావును కేంద్ర ప్రభుత్వం కట్టడి చేయకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని తీసుకోవడం గిరిజన తెగల మధ్య మరింత ఆజ్యం పోసింది. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 లోని కటాఫ్ తేదీని 2020 వరకు పొడిగించాలి. అప్పటివరకు పోడు భూములను సాగు చేస్తున్న వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి. పోడుభూములపై యాజమాన్యహక్కు కల్పించి బ్యాంకురుణాలు ఇవ్వాలి. వేలాదిమంది గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే బయ్యారం ఉక్కుపరిశ్రమను కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేయాలి అన్నారు. నల్లమల్లలో యురేనియం తవ్వకాలను నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలి అన్నారు. దేశవ్యాప్తంగా పెరిగిన గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ ను పెంచాలి. ములుగు లో ఏర్పాటు చేస్తున్న గిరిజన విశ్వవిద్యాలయంలో గిరిజన విద్యార్థులకు 80 శాతం రిజర్వేషన్ కల్పించాలి. జాతీయ ఎస్.టి.కమిషన్ ప్రాంతీయ కార్యాలయాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలి. షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టం, పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి అన్నారు.

జిల్లా పోలీస్ శాఖలో నిరుపయోగకరంగా ఉన్న వస్తువుల వేలం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి20) జిల్లా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో ఉపయోగించి ప్రస్తుతం నిరుపయోగకరంగా మారిన వస్తువులను మంగళవారం నాడు ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురం నందు వేలం ద్వారా విక్రయించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు ఒక ప్రకటనలో తెలియజేసారు.ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ ,ఐరన్ స్క్రాప్,కుట్టు మిషన్,పాత టైప్ మెషిన్స్ మరియు ఇతర వస్తువులకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి వేలంపాట నందు ఆసక్తి గల వారు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో పాటు ఒక జిరాక్స్ కాపీ తీసుకొని ఆర్ఐ అడ్మిన్ రవి (8712682143) సంప్రదించగలరని తెలియజేసారు.

వడగళ్ల వానకు నష్టపోయిన వారిని తక్షణమే ఆదుకోవాలి

– భూక్య తిరుపతి నాయక్

కరీంనగర్ టౌన్, మార్చి 20(వాయిస్ టుడే): రాళ్ళ వర్షంకు జరిగిన నష్టం పై తక్షణమే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సంబంధిత వ్యవసాయ, విద్యుత్, ఉద్యాన వన శాఖ, క్షేత్ర స్థాయి లో పరిశీలించాలని కోరిన తిరుపతి నాయక్. భారీ వర్షానికి కూలిన పాత ఇల్లను పరిశీలించి సహాయం అందించాలి పాత ఇల్లు కూలి పోవడం గోడలు పడి పోవడం వలన పూర్తిగా ఇల్లు కూలి పోతే లక్ష రూపాయలు, చెట్లు విద్యుత్ స్థంబాలు పడి పోయి ప్రజలకు ఇబ్బంది లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి అన్నారు. పలు గ్రామాల్లో వర్షం పడి పంట నష్టం జరిగింది. నష్టపోయిన పంటకు ఎకరానికి 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులని ప్రభుత్వం ఆదుకోవాలని చెప్పారు. అకాల వర్షానికి మామిడి, కొబ్బరి ఇతర తోటలు తీవ్ర నష్టం జరిగిందన్నారు. వేంటనే అధికారులు చర్యలు లు చేపట్టాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

లోక్ సభ ఎన్నికలు - 2024 పై నోడల్ అధికారి శిక్షణ

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి20) లోక్ సభ ఎన్నికలు –2024 నకు సంబందించి ఎన్నికల కోడ్ అమలు అయినందున జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అల ఆదేశాల మేరకు ఈరోజు సమీకృత జిల్లా అధికారుల కార్యాలయము, భద్రాద్రి కొత్తగూడెం నందు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా ఖర్చులు నోడల్ అధికారి సయ్యద్ ఖుర్షీద్ ఆధ్వర్యంలో ఖమ్మం మరియు మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లందు మరియు పినపాక నియోజకవర్గముల యొక్క అసిస్టెంట్ ఖర్చులు అబ్సర్వర్లు, అకౌంటింగ్ టీం మరియు వీడియో వ్యూవింగ్ టీం లకు ఈ శిక్షణ కార్యక్రమం నీర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి టీంలను ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని, ఎన్నికల వ్యయ ఇతరత్రా అంశాలను సునిశితంగా పరిశీలించాలని తెలియచేశారు. మరియు అట్టి అధికారుల యొక్క విధివిధానాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణకు జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి ఎం డి.అలీం తో పాటు అన్ని నియోజకవర్గముల అసిస్టెంట్ ఖర్చులు అబ్సర్వర్లు, అకౌంటింగ్ టీం మరియు వీడియో వ్యూవింగ్ టీం వారు హాజరయినారు.

పొట్టి శ్రీరాములు తెలుగు
విస్తరణ సేవా విభాగ
2022 కీర్తి

ఆచార్య డా. మధుసూధన్ రెడ్డి ప్రతిష్టాత్మక కీర్తి పురస్కారం స్వీకారం

కరీంనగర్ టౌన్, మార్చి 20(వాయిస్ టుడే): కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ , లయన్ డా ఆచార్య బి మధుసూధన్ రెడ్డి చేసిన సేవలకు గాను శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2022 సంవత్సరానికి ఎంపిక చేసిన కీర్తి పురస్కారం ఈ రోజు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదు మెట్రో ప్రాజెక్ట్ యండి ఎన్ వి ఎస్ రెడ్డి, యూనివర్సిటీ విసి ఆచార్య తంగెడ కిషన్ రావు చేతుల మీదుగా ప్రతిష్టాత్మక పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ "కీర్తి పురస్కారం" స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురస్కారం నా ప్రియ లయన్స్ మిత్రులకు మనస్ఫూర్తిగా అంకితం చేస్తున్నాను అన్నారు. డా బి మధుసూధన్ రెడ్డి వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం బూరుగుమల్ల గ్రామంలో పేద వ్యవసాయ కుటుంబంలో జన్మించి చదువు మీద మక్కువతో వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎమ్మెస్సీ బంగారు పథకం మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పట్టా పొంది కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కళాశాల అధ్యాపకుడిగా అంచెలంచెలుగా అదే కళాశాల ప్రిన్సిపాల్గా, ఎన్ సి సి కమండెంట్ గా విశేష సేవలు అందించారు. అధ్యాపకుడిగానే కాకుండా కవిగా , సామాజిక సేవకుడిగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 21 మార్చి, 2024

మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలను గుర్తించి సేవ చేయడం అభినందనీయం

పిసిసి మెంబర్ నూకల రమేష్

మందమర్రి మార్చి 20 (వాయిస్ టుడే) ఊరు మందమర్రిలో మా ఊరు సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి ఇబ్రహీం సంఘ అధ్యక్షులు పెద్ది రాజన్న ఆధ్వర్యంలో బుధవారం పిసిసి మెంబర్ నూకల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై 35 మంది నిరుపేదలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూకల రమేష్ మాట్లాడుతూ ప్రతినెల మా ఊరు సేవా సంఘం తరపున పేదలను గుర్తించి సంఘం ఆధ్వర్యంలో సేవ చేయడం అభినందనీయమని ఇలాంటి సేవా కార్యక్రమాలు తమ వంతుగా చేయూత నిస్తామని అన్నారు. అలాగే ఫారెస్ట్ రిటైర్డ్ అధికారి కనుకుంట్ల మల్లయ్య ఈ కార్యక్రమంలో భాగస్వాములై నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగిందని. ఎవరైనా సరే దాతలు వస్తు రూపంలో మా ఊరు సేవా సంఘం తరఫున పేదవారికి డొనేట్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘ సభ్యులు ఎం.డి ముజాహిద్, పాలమాకుల భీమసేన్, పెద్ది భార్గవ్, మేసినేని అరుణ్, పల్లె మహేందర్, పృథ్వి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం చేపట్టండి

జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

సూర్యాపేట ,మార్చి 20(వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లాలో మిగిలి ఉన్న ఉపాధి కూలీలా బ్యాంక్ అక్కౌంట్ కు ఆధార్ అనుసంధానం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు డి ఆర్ డి ఓ సిబ్బంది పోస్టల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న వారికి వేసవి లో ఎక్కువ పనులు కల్పించాలని సూచించారు. జిల్లాలోని ఇంకా 8925 మంది ఉపాది హామీ పథకం కూలీలకు ఆధార్ కు బ్యాంకు అకౌంటు అనుసందానం చేయవలసి ఉందని (NPCI), అట్టి పనులను సత్వరమే పూర్తి చేసి కూలీలకు సకాలంలో వేతనాలు అందే విధంగా చూడాలని జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ జి. మధుసూదన రాజు , పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

అకాల వర్షాల వల్ల నష్టపోయిన.. రైతులను ఆదుకోవాలి: కొల్లు

కోదాడ, మార్చ్20 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల కారణంగా పంటలు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు పది వేల రూపాయలు చొప్పున నష్ట పరిహారాన్ని అందించి, ఆదుకోవాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతులు వేలాది రూపాయలు ఖర్చు పెట్టి, ఆరుగాళం శ్రమించి పంటలను సాగు చేస్తే అకాల వర్షాలతో వారి రెక్కల కష్టం నేల పాలైందని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికి ప్రభుత్వం ఇంతవరకు స్పందించక పోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అకాల వర్షాలతో పంటలు నష్ట పోయిన రైతులకు ఒక్కో ఎకరానికి పది వేల రూపాయల చొప్పున తక్షణమే నష్ట పరిహారం అందించి, ఆదుకోవాలని తెలుగు రైతు సంఘం డిమాండ్ చేస్తున్నదని తెలిపారు.

ఐసీడీఎస్ పోషణ పక్వాడా

అశ్వాపురం,మార్చి 20:(వాయిస్ టుడే) గర్భిణీ,బాలింతల ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో దోహద పడుతుంది అని సీడీపీఓ ప్రమీల అన్నారు. మండలంలోని తుమ్మలచెరువు రైతువేదిక నందు బుధవారం ఏర్పాటు చేసిన మండలస్థాయి పోషణ పక్వాడా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై గర్భిణీలకు శ్రీమంతం,చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణీలకు,బాలింతలకు ఆమె పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీ డీఎస్ ఏసీడీపీఓ రేవతి, సూపర్ వైజర్లు రాజేశ్వరి, సక్కుబాయి, మండలంలోని అంగన్వాడీ టీచర్లు, తల్లులు, స్థానికులు పాల్గొన్నారు.

ఎన్నికల సమాచారం మీడియా సెంటర్ ద్వారా అందుకోవాలి

మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్, యస్.పి కలసి ప్రారంభం

ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలి

సూర్యాపేట, మార్చి 20(వాయిస్ టుడేప్రతినిధి) పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కాలెక్టరేట్ లోని రూమ్ నెం. జి..4 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, యస్.పి. రాహుల్ హెగ్డే కలసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, యస్.పి. తో కలసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలు వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ, మంజూరు చేయాలని సూచించారు. శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఎన్నికలు నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకు మీడియా సహకారం అవసరమని ఈ సందర్బంగా అన్నారు.

అనంతరం యస్.పి. రాహుల్ హెగ్డే మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు , ప్రకటనలు ప్రసారం చేయవద్దని అట్టి వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, అదనపు యస్.పి.నాగేశ్వర రావు,డిపిఆర్ఓ రమేష్ కుమార్, డి.ఐ.ఈ. మల్లేశం, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, మీడియా మిత్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

మఖ్తల్ మార్చి 20 వాయిస్ టుడే ప్రతినిధి : మఖ్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1982-84 ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల వార్షికోత్సవ సమావేశం మంతన్ గోడ్ గ్రామంలో జయనంద్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మంతన్ గోడు గ్రామంలో దాదాపు 200 మంది పేదలకు హైదరాబాద్ నివాసి ల్యాబ్ క్రిష్ణమూర్తి (కిరణ్ డయాగ్నొస్టిక్ సెంటర్) ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి క్యాంపు చైర్మన్ గా కృష్ణయ్య గౌడ్ వ్యవహరించగా ... మిత్రులు రాజుల ఆశిరెడ్డి, అశోక్ గౌడ్ , మారుతి గౌడ్ , బిజ్వార్ వెంకట రామారెడ్డి , రామ్ గోపాల్ , తిరుమల రావు, ఆర్ఎంపీ చక్రధర్ , హనుమంత రెడ్డి , మబ్బులు హుస్సేన్ , వెంకటేష్ గౌడ్ , లక్ష్మీ ప్రసాద్, తదితర మిత్రులు 40 మంది వరకు పాల్గొన్నారు.

దుర్గమ్మ తల్లి ఆలయ భూమి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలో దుర్గమ్మ తల్లి ఆలయ నిర్మాణ భూమి పూజలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ శంకుస్థాపన చేశారు. భూమి పూజకు విచ్చేసిన బీర్ల ఐలయ్య కి గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.

బీరప్ప కామరావతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ వెంకట రమణారెడ్డి

ఇల్లంతకుంట :ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో గత వారం రోజులుగా జరుగుతున్న శ్రీ బీరప్ప, కామరావతి వేడుకల్లో ఎంపీపీ వుట్కూరి వెంకట రమణారెడ్డి పాల్గొని ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బీరప్ప కామరావతి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఎంపీపీ కి డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు . అనంతరం బీరప్ప కామరావతి దేవుళ్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంపిపి ని మాజీ ఎంపీపీ గుడిసే ఐలయ్యని సన్మానించారు. ఇంత ఘనంగా నిర్వహించడం సంతోషదాయకమని, తెలంగాణ ప్రభుత్వం గ్రామ దేవతల వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. గొల్ల కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుడిసేఐలయ్య, ఎంపీటీసీ నాయిని స్రవంతి రమేష్ గౌడ్,నాయిని శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎలుక అనిల్, నక్క రవి, యాస తిరుపతి, మాధవరెడ్డి, లెంకల రాజు, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిక్షనరీ పంపిణీ

కోదాడ/నడిగూడెం ,మార్చ్ 20(వాయిస్ టుడేప్రతినిధి.) స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ అండ్ తెలుగు డిక్షనరీలు పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అయిన కె సీతాలక్ష్మి ఆదేశానుసారం గురుకుల విద్యాలయాల సంస్థ పంపిణీ చేసిన డిక్షనరీలను ఈరోజు పాఠశాల ప్రిన్సిపాల్ అయిన సిహెచ్ ధన విజయలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ధన విజయలక్ష్మి మాట్లాడుతూ డిక్షనరీలను ఉపయోగించుకొని విద్యార్థులు తమ యొక్క నైపుణ్యాలను మరియు ఇంగ్లీషులో పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ రేణుక, ఉపాధ్యాయులు ఏ వెంకటేశ్వర్లు, డి రవి కృష్ణ, లైబ్రేరియన్ సిహెచ్ నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

చేయూత్ ఫౌండేషన్ (ఎన్‌జిఓ) జమ్మికుంట సభ్యులకు జాతీయ స్థాయి అవార్డు

వాయిస్ టుడే - జమ్మికుంట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ అవార్డ్ సెలబ్రేషన్ 2024 రవీంద్ర భారతి హైదరాబాద్ లో 19 వ తేదీ సాయంత్రం 5 గం. లకు అందజేశారు. దాదాపు సౌత్ రీజియన్ రాష్ట్రాల నుండి దాదాపు 30 మంది సభ్యులకు వివిధ రంగాల నుండి ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ వేదిక పై చేయూత్ ఫౌండేషన్ ఎన్.జి. ఓ సభ్యులకు గతంలో కరోనా కాలంలో వారు చేసిన ఉచిత మాస్కుల పంపిణీ,ఉచిత అన్నదానం, నిరు పేదలకు పళ్ళు,నిత్యావసరాల పంపిణీ, కరోనా రోగులకు ఉచిత మందుల పంపిణీ, కానిస్టేబుల్ మహిళా అభ్యర్థినులకు ఉచిత అల్పాహారం, టీ షర్ట్స్, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ,మహిళ ఉపాధి కల్పనకు ఉచిత కుట్టు శిక్షణ,మొదలగు కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించినందుకు గాను ఎన్.జి. ఓ వ్యవస్థాపకుడు దూడపాక శ్రీనివాస్ కు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా పురస్కార్ అవార్డు, సభ్యులు అభేద బాను, శిరీష లకు రాణి రుద్రమదేవి సేవా పురస్కార్ జాతీయస్థాయి అవార్డులు ముఖ్య అతిథులు ఐన రష్మి ఠాకూర్ మిస్ ఏసియా ఇంటర్నేషనల్ మిస్ ది ప్లానెట్,

దాసరి పార్వతి సరిగమ సింగర్ జీ తెలుగు ఫేమ్, కల్పన పొన్నం యూ ట్యూభర్, రాజుగాడు మూవీ డైరెక్టర్ సంజనా రెడ్డి, ఏ పి ఉమన్ కమిషన్ మెంబర్ రుకియా,మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్ చెరిపెల్లి చేతుల మీదుగా అందుకున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సమాజానికి సేవలు చేయాలని వారు కోరుతూ షీల్డ్, ప్రశంసా పత్రం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లోనీ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు జాతీయ స్థాయి అవార్డ్ రావడం పట్ల వివిధ సంఘాల నాయకులు,ప్రముఖులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, సామాజిక వేత్తలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు.

మానవత్వం చాటుకున్న హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్

వాయిస్ టుడే - హుజురాబాద్: హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామానికి చెందిన కొక్కండ దక్షిణామూర్తి హుజురాబాద్ పట్టణానికి వచ్చి తన గ్రామానికి బైక్ పై వెళ్తున్న క్రమంలో క్రింద పడి తీవ్ర గాయల తో రోడ్డు పై పడి ఉండగా సింగపూర్ నుండి హుజురాబాద్ వస్తున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ గాయపడిన వ్యక్తిని చూసి హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ దవాఖాన కి ఆటోలో తరలించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం హుజురాబాద్ ప్రభుత్వ దవాఖాన వైద్యులకు ఫోన్ చేసి గాయపడిన వ్యక్తి ని దవాఖాన కి పంపిస్తున్నామని ఆయనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

జిల్లా సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు

కరీంనగర్ 20(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లాలోవడగళ్ల వానల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున ఇచ్చి వెంటనే ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) జిల్లా సహాయ కార్యదర్శిపైడిపల్లి రాజు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ వేలాది ఎకరాల పంటలు నష్టపోయాయని వడగళ్ల వాన రైతన్నను తీవ్ర ఆందోళన గురి చేసిందని ఆయన అన్నారు వరి. మామిడి, బత్తాయి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పంట చేతికి వచ్చిన రైతన్నకు వడగండ్ల వాన కడగండ్లు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాన బీభత్సం వల్ల పండ్లు ఎక్కడ పడితే అక్కడ పడి చేతికి వచ్చిన పంట పూర్తిగా నాశనం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. యాసంగిలో సాగుచేసిన జొన్న, మొక్కజొన్న నష్టం జరిగిందని ఇప్పటికే చేతికి వచ్చిన జొన్న, మొక్కజొన్న పంటల మార్పిడికి ఈ వర్షాలు ఇబ్బందికరంగా మారాయని ఆయన వాపోయారు. పంట నష్టపోయిన ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికారులు నష్ట అంచనాలు వేసి ప్రభుత్వానికి పంపించాలని పేర్కొన్నారు. ఈ సీజన్ లో రైతు బీమా పథకం లేకపోవడం వల్ల రైతన్నకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో కరెంటు తీగలు పడి చాలా చోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు 25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) డిమాండ్ చేస్తుందని పైడిపల్లి రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దొండపాడులో శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి 21వ వార్షికోత్సవ తిరునాళ్ళ జాతర మహోత్సవం

హుజూర్ నగర్,(వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఒంగోలు జాతి కోడెల బల ప్రదర్శన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ, చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారు గ్రామానికి ఎంతో ప్రత్యేకం, ఈ గ్రామంలో గతంలో పంటలు పండక పొలాలు ఎండిపోయి . నీరు లేక సరైన సౌకర్యాలు లేక ప్రజలు నానా ఇబ్బంది పడ్డారు ఇక్కడ ప్రజలు. అప్పుడే ఆ గ్రామంలో వెలిసిన శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారు ప్రజలకు ఎంతో ప్రత్యేకం . అప్పటినుండి గత 20 సంవత్సరాల నుండి అమ్మవారి తిరునాళ్ల జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు జరుపుకుంటారు.

21వ జాతర ఆహ్వానం

23-3-2024 శనివారం నుండి 27-3-2024 బుధవారం వరకు ఐదు రోజుల తిరునాళ్ళ

ఈ గ్రామంలో గత 20 సంవత్సరాలు నుండి తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఒంగోలు జాతి కోడలా ఎద్దుల పందాలు ఘనంగా నిర్వహిస్తారు. దేవాలయ అర్చకులు, వేదాంతం వెంకట గోపాల కృష్ణమాచార్యులు, శ్రీనివాస ఆనందచార్యులు, మరియు గ్రామ పురోహితులు నార్ల శాండల్య శర్మ మాట్లాడుతూ, ఈ దొండపాడు గ్రామము అంటే రెండు రాష్ట్రాల ప్రజలకి ఎంతో ప్రత్యేకం, ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తాము , ఈ పూజా కార్యక్రమంలో ప్రజలు భక్తులు ఈ ఐదు రోజులు భక్తులు వేలాదిమంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవార్లకు బోనాలు మొక్కుబడులు చెల్లించుకుంటారు,అని తెలిపారు.

దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈ ఐదు రోజుల జరిగే జాతరకు, ఐదు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తాము, మంచినీరు సౌకర్యం కల్పిస్తాము, జాతరకు వచ్చే ప్రజలు ఎవరికి ఎలాంటి ఇబ్బంది జరగకుండా ప్రకడ్బందీగా నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాత ప్రారంభకులు గా హుజూర్నగర్ శాసనసభ్యులు నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు నలమాధ పద్మావతి, హాజరవుతారు, అని కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా మజీ మంత్రి ఈటల జన్మదిన వేడుకలు

కేంద్రంలో కేక్ కట్ చేసి, అన్నదానం

సైదాపూర్ మార్చి20 :(వాయిస్ టుడే)బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను బుధవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు, కర్యకర్తలు, ఈటల అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ వీరఆభిమాని ఈరాల శ్రీనివాస్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపీణి చేసి అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈరాల శ్రీనివాస్, వెన్కెపల్లి ఎంపీటీసీ సభ్యుడు జంపాల సంతోష్ లు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ప్రజల సంక్షేమమం కోసం నిరంతరం పరితపించే వ్యక్తి ఈటల రాజేందర్ అని చెప్పారు. భవిశ్యత్ లో ఈటల రాజేందర్ ఎంతో ఉన్నతస్థాయికి ఎదగాలని, అన్ని వార్గల ప్రజలకు వారి సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. బిజెపి పార్టీని రాష్ట్రం లో మరింత భివృద్ధి పరిచాలని వారు కోరారు. రాబోయె లోక్ సభ ఎన్నికల్లో ఈటెల రాజేందర్ అత్యధిక మోజార్టీతో గెలువబోతున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీ సభ్యులు జంపాల సంతోష్, నాయకులు నెల్లి శ్రీనివాస్,నీర్లా సతీష్, బైరవేని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ శంకర్, ఎడబోయిన నరేష్, నెల్లి సంపత్, చలివేరి రాజు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్ర వెంకటేష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

వాయిస్ టుడే - జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని స్పందన అనాధాశ్రమంలో ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎర్ర వెంకటేష్ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ అభిమానులు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈటల రాజేందర్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్ర వెంకటేష్ రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా తన హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పడుపినుటి శివకుమార్, ప్రశాంత్, పరశురాం, అఖిల్, లాడెరాజు, నితిన్, శివ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఏఎస్సై మార్కొండ కిషన్ మృతి

కరీంనగర్ 20(వాయిస్ టుడే)కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్సై గా విధులు నిర్వహిస్తున్న మార్కొండ కిషన్ (59) బుధవారంనాడు కరీంనగర్ జ్యోతినగర్ లోని తన నివాసంలో గుండెపోటుతో మృతిచెందారు. 1984 బ్యాచ్ కి చెందిన ఏఎస్సై కిషన్ గారు 40 సంవత్సరాలు సుదీర్ఘ కాలంపాటు పోలీస్ శాఖలో సేవలందించారు. అతని ఉత్తమ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే అతి ఉత్క్రిష్ట సేవా పథకాన్ని ప్రకటించిగా, కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. మృతుడికి భార్య , ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్ల వున్నారు. అంత్యక్రియలు వారి స్వగ్రామమైన తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో జరగనున్నాయి.

కరీంనగర్‌లోని హొటళ్లు, లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు

కమీషనరేట్ వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



కరీంనగర్ 20(వాయిస్ టుడే)రానున్న ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకునే ముందస్తు చర్యల్లో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేసామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు . ఇందులో భాగంగా బుధవారం రాత్రి కరీంనగర్ లోని అన్ని హొటళ్లు లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. అక్రమ డబ్బు , మద్యం , ఇతర వస్తువుల పంపిణీ చేసే చర్యలకు పాల్పడే వారిని కట్టడి చేసేలా చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఈ దాడులు కొనసాగుతాయని వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల నియమావళిని పాటించాలని , ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపడతామని అన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు.

అపోహాలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండీ..!

నేత్రదాత సదానందం సంస్మరణ సభలో వక్తల పిలుపు

నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం

పెద్దపల్లి జిల్లా: మార్చి. 20 (వాయిస్ టుడే) గోదావరిఖని: నేత్రదానం గొప్ప దానమని, అపోహలు వీడి ప్రతి ఒక్కరూ నేత్రదానంకు ముందుకు రావాలని గోదావరిఖని మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కజాంపురం రాజేందర్, సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజమొగిలి, రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసు పిలుపునిచ్చారు. స్థానిక చంద్రశేఖర్ నగర్ కు చెందిన కోరె సదానందం అనే మెడికల్ వ్యాపారి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దుఃఖంలో కూడా ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించారు. ఈ సందర్భంగా నేత్రదాత సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం వారి నివాసంలో నిర్వహించారు. ముందుగా నేత్రదాత ఆత్మశాంతి చేకూరాలని కోరుతూ.. రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదానందం నేత్రాలను దానం చేసిన నేత్రదాత కుటుంబ సభ్యులను అభినందించారు. నేత్రదానం, అవయవ దానం, శరీర దానంపై అవగాహన కల్పించారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇదే కార్యక్రమంలో మెడికల్ అండ్ డ్రగ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేత్రదాత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి బెనిగోపాల్ త్రివేది, మెడికల్ అండ్ డ్రగ్ అసోసియేషన్ ప్రతినిధులు కరుణాకర్, సతీష్, శ్రీనివాస్ తోపాటు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంటకు చెందిన ఫోటో గ్రాఫర్ విజయగిరి రాంబాబు ద్వితీయ బహుమతి

వాయిస్ టుడే - జమ్మికుంట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో “కెమెరా ఐస్” పేరిట, హైదరాబాద్ కేబిఆర్ పార్కులో బుధవారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో జమ్మికుంటకు చెందిన ఫోటో గ్రాఫర్ విజయగిరి రాంబాబు ద్వితీయ బహుమతి అందుకున్నారు. అటవీ సంపద,వన్యప్రాణులు, పక్షులు,తదితరాలను తన కెమెరాలో అద్భుతంగా నిక్షిప్తం చేసినందుకుగాను,ఈ అవార్డు ప్రధానం చేశారు.అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఎంసీపర్గెన్, కన్జర్వేటర్ ఎం శివాని డోగ్రా తదితరులు ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా, పలువురు ఫోటోగ్రాఫర్ రాంబాబును అభినందించారు.

రాజ్యాంగ పరిరక్షణ మనందరి లక్ష్యం

భీమదేవరపల్లి వాయిస్ టుడే మార్చ్ 20: రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని కొప్పూరు గ్రామంలో గ్రామ స్థాయి అంబేద్కర్ సంఘం నూతన కమిటీని మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొప్పూరు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా కొమ్ముల రవీందర్, ఉపాధ్యక్షుడిగా మంద రాజు, ప్రధాన కార్యదర్శిగా గడిపి రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అందులో భాగంగా మండలంలో గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, ప్రజా సంఘాల నాయకులు ద్యాగల సారయ్య, అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు బొల్లంపల్లి రమేష్, తాళ్లపల్లి అశోక్, సుంచు సతీష్, కొమ్ముల రవీందర్, ఎర్ర మొగిలి, కొమ్ముల కుమారస్వామి, తూముల రాజమౌళి, కొమ్మల రాజేందర్, అంబాల చక్రపాణి, గడిపి బిక్షపతి, రేణికుంట్ల ప్రసాద్, తాదూరి చిరంజీవి, సుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

PRP NEWS 9704142433
20 March 2024 2:32 pm

జోరుగా గ్రామాల్లో కోనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులు

మంత్రి పొన్నంకు ధాన్యావాదాలు తెలుపుతున్న నాయకులు

సైదాపూర్ మార్చి 20: (వాయిస్ టుడే)కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఏగ్రామానికి వెళ్లిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి.రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైదాపూర్ మండలానికి 3కోట్ల రూపాయాలు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరి చేయటంతో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయి.వెంకటేశ్వర పల్లే గ్రామంలో 10లక్షల రూపాయాల నిధులతో వైకుంఠదామంలో సీసీ పోస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామా శాఖ అధ్యక్షులు భాషవేని సంపత్, సీనియర్ నాయకులు ఎర్రల్ల శ్రీనివాస్ తెలిపారు.పెరుకపల్లే గ్రామ పరిధిలోని గుడెంలో 15లక్షల రూపాయాల విలువ గల సీసీ రోడ్డు పనులు చురుకుగా కోనసాగతున్నాయని కాంగ్రెస్ నాయకులు బత్తుల సంపత్,చల్లురి సదానందం, బత్తుల బాలకృష్ణలు తెలిపారు.గ్రామాల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నాయకులు, కర్యకర్తలు, అభిమానులు ధన్యావాదాలు తెలియజేస్తున్నారు.

WS 9704142433

రైతు ఫిర్యాదుపై సైదాపూర్లో ఇరిగేషన్ డిఈ విచారణ

సర్వే పూర్తి అయ్యేంత వరకు ఏలాంటి పనులు చేయద్దని సూచన

సైదాపూర్ మార్చి 20 :(వాయిస్ టుడే) సర్వేయర్ తో సర్వే చెయించెంత వరకు ఏలాంటి పనులు చెపట్టవద్దని ఇరిగేషన్ డిఈ సదయ్య, ఏఈలు ఆంజనేయులు తేలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ సమీపంలోని నాల చేరువు నుండి వచ్చె సాగు నీరు రాకుండా కొంతమంది అక్రమంగా అట్టి కాలువను ముసివేసి సీసీ రోడ్డు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని అదే గ్రామానికి చెందిన పోశెట్టి అజెయ్ కుమార్ అనే రైతు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ డిఈ సదయ్య, ఏఈలు అంజనేయులు గ్రామానికి చేరుకోని గ్రామస్థుల సమక్షంలో మొఖపై ప్రాథమిక విచారణ చేసి, కాలువలను పరీశీలించారు.చెరువు నుండి వస్తున్న నీటితో భవిష్యత్లో పంటలు వండుతాయని, ఆట్టి కాలువ మూసివేసి సీసీ రోడ్డు పోస్తే తమకు అన్యాయం జరుగుతుందని పలువురు రైతులు అధికారుల ముందు అవేదన వ్యక్తం చేశారు. ఇరువర్గాలు మాటలు విన్న ఇరిగేషన్ అధికారులు రెవిన్యూ అధికారులచే సర్వే చేసేంత వరకు వెచి ఉండాలని అప్పటి వరకు ఏలాంటి పనులు చేపట్టవద్దని ఇరువురికి తెలియజేశారు.

ఏ హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 45 మంది విద్యార్థులకు అరుణోదయ పాఠశాలలో స్కాలర్షిప్లు

(వాయిస్ టుడే చింతలపాలెం మండల్ రిపోర్టర్) (20 మార్చి 2024) సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో .ఏ హెచ్ఆర్ ఫౌండేషన్ వారు ఈరోజు అరుణోదయ పాఠశాలలో 45 మంది విద్యార్థులకు 2,94,000/రూ స్కాలర్షిప్లు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏ హెచ్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు అన్నపరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం మండల అధ్యక్షులు సైదులు దొంగల కార్తి క్ మరియు అరుణోదయ పాఠశాల యాజమాన్యం పాల్గొనడం జరిగింది.

అర్ధరాత్రి ఓ వ్యక్తిపై గొడ్డలితో దాడి

(వాయిస్ టుడే చింతలపాలెం మేళ్లచెరువు మండల్ రిపోర్టర్) హుజూర్నగర్ నియోజకవర్గం మేళ్లచెరువు మండలంలో నిన్న అర్ధరాత్రి ఓ వ్యక్తిపై గొడ్డలితో దాడి. మేళ్లచెరువు మండలానికి చెందిన గోపిశెట్టి శంకర్ మరియు అతని కుమారుడు మని ఇద్దరు కలిసి చింతలపాలెం మండలానికి చెందిన షేక్ షంషీద్ అనే వ్యక్తిపై గొడ్డలితో దాడి చేయగా అతని చెవి భాగానికి తీవ్ర గాయాలు కాగా అతను హుటా హుటిగా మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ కీ వెళ్ళి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి అతనిని వైద్య చికిత్స నిమిత్తం హుజూర్నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం కోదాడలోని వైష్ణవి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు అని మేళ్లచెరువు ఎస్ఐ పి పరమేష్ తెలిపారు.

చైర్మన్‌ను అభినందించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

వరంగల్ (వాయిస్ టుడే) వరంగల్ కాంగ్రెస్ సీనియర్ నేత మరియు పరకాల నియోజకవర్గం ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నూతనంగా "కూడ చైర్మన్" గా నియమితులు అయిన సందర్భంగా హైదరాబాద్ లోని ఆఫీస్ లో పుష్ప గుచ్చం తో పాటు శాలువాతో వారిని సన్మానించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎలగొండ ప్రవీణ్,పత్తిపాక తిరుపతి, కట్కూరి రవి,ఇంద మనోజ్, కందికొండ లక్కీ మొదలగు వారు తెలిపారు.

రమ సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్‌గా చీదర వీరన్న నియామకం

తొర్రూర్ మార్చి 20, వాయిస్ టుడే : పట్టణ కేంద్రంలోని మహబూబాద్ రోడ్ లో గల కే వి బి నగర్ లో ఉన్న శ్రీ హరి హర క్షేత్రం ఆలయ ప్రాంగణంలో నెలకొని ఉన్న శ్రీ రమా సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి కన్వీనర్ గా చీదర వీరన్న ను నియమించినట్లు బుధవారం హరిహర క్షేత్ర ఆలయ నిర్వహణ కమిటీ బాధ్యులు దారం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా చీదర వీరన్న మాట్లాడుతూ తనపై నమ్మకంతో కన్వీనర్ బాధ్యతను అప్పజెప్పినందుకు విశ్వాసంతో భక్తిశ్రద్ధలతో అందరినీ కలుపుకొని పోయి ఆలయ అభివృద్ధి కొరకై కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా నన్ను నియమించిన ఆలయ బాధ్యులు, దారం ప్రసాద్, పదవి రావడానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నోటి శుభ్రతతో ఆరోగ్య భద్రత

తొర్రూరు మార్చి 20, వాయిస్ టుడే : నోటి శుభ్రతతో ఆరోగ్య భద్రత ఉంటుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్ తెలిపారు. ప్రపంచ ఓరల్ హెల్త్ డే ను పురస్కరించుకొని దంత వైద్యురాలు డాక్టర్ మీరాజ్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో నోటి ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో పాల్గొని మాట్లాడుతూ అతిగా పండ్లు తోమడం, నాలుక మీద టంగ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం ద్వారా నోటికి ఉపయోగపడే బ్యాక్టీరియాలు నశించిపోతాయని గుర్తుంచుకోవాలన్నారు. దంతాలపై పాచి పెరగకుండా చూసుకోవాలని, దంతాలకు సంబంధించిన సమస్యలొస్తే దంత వైద్యున్ని సంప్రదించాలన్నారు. దీని వల్ల నోరు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవచ్చన్నారు. అనంతరం డాక్టర్ మీరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దంతాల శుభ్రత పాటించాలని లేదంటే వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. దంత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఆరు నెలలకోమారు దంత వైద్యున్ని సంప్రదించి పుచ్చు పళ్ళు రాకుండా నివారించుకోవాలన్నారు. నోటిశుభ్రత పాటించకపోతే నోటి క్యాన్సర్, చిగుళ్ల వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బ్రష్, పేస్టులు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జ్వలిత, డాక్టర్ ప్రియాంక, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజసుకన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతలపాలెం మండలంలో అటవీ భూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

(వాయిస్ టుడే చింతలపాలెం మండల రిపోర్టర్) సూర్యాపేట జిల్లాచింతలపాలెం మండల కేంద్రంలో అటవీ భూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన జిల్లా స్థాయి అటవీ పరిరక్షణ కమిటీ సమావేశంలో అటవి పరిరక్షణ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ చింతలపాలెం లో ఉన్న డిస్-రిజర్వ్ చేయబడిన భూమి, ఫీల్డ్ లో రిజర్వ్ చేయబడిన భూములను గుర్తించి వాటికి సరిహద్దులు పెట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అటవీ భూములకు హద్దులు లేకపోవడం వలన గ్రామస్తులు అటవీ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని కావున ఫారెస్ట్, రెవెన్యూ, పోలీస్ అధికారులు అటవీ భూముల సంరక్షణ పై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్, రెవెన్యూ, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి అటవీ రెవెన్యూ ప్రాంతాలను గుర్తించి సరిహద్దులను నిర్ణయించాలని కలెక్టర్ తెలిపారు ప్రాంతాన్ని గుర్తించడం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కృష్ణ నదిలోని మట్టిని అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని అట్టి వారిపై తడి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అటవీ, మైనింగ్, రోడ్డు రవాణా, రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఇట్టి వారిపై అటవీ హక్కుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అలాగే ఎలాంటి పనులు చెల్లించకుండా అనధికారికంగా నడిచే వాహనాలపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట ఆర్డీవో సురేష్ రెడ్డి కి కలెక్టర్ ఆదేశించారు. జాన్ పహాడ్ దగ్గరలో ఉన్న పసుపు బోర్డు అడవి ప్రాంతంలో సాగర్ కాలువకు ఇరువైపులా ఉన్న అటవీ భూములలో సాగర్ నీటిని అక్రమంగా తరలించి అటవీ భూముల ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పోలీసుల అధికారుల సహకారంతో భూములను తిరిగి స్వాధీనం చేసుకొనుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో ముందుగా కన్వీనర్ మరియు జిల్లా అటవీ అధికారి వి. సతీష్ కుమార్, సూర్యాపేట జిల్లాలోని ఉన్న అటవీ ప్రాంతం మరియు జిల్లాలోని అడవి ప్రాంతం గురించి మరియు అడవుల సంరక్షణలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి వాటి యొక్క చాయ చిత్రాలను చూపిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే , జాయింట్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డి టి డబ్ల్యూ ఓ శంకర్, ఆర్డీవో సురేష్ రెడ్డి, జిల్లా మైనింగ్ అధికారి సుధాకర్ రెడ్డి, తాసిల్దార్ టి సురేందర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజనీర్ ప్లాన్ లేకుండా నాణ్యతను గాలికి వదిలేసి నిర్లక్ష్యంతో
రైతులను రోడ్డున పడేసిన ఓ కాంట్రాక్టర్ నిర్వాకం

తొర్రూర్ మార్చి 20, వాయిస్ టుడే : ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇంజనీర్ ప్లాన్ లేకుండా చెక్ డాం నిర్మించి రైతులను రోడ్డున పడేసిన ఓ కాంట్రాక్టర్ నిర్వాకం వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా పెద్దవంగర మండలం బొమ్మకల్లు గ్రామ శివారు పాలేరు వాగుకు అనుకొని కర్కాల గ్రామానికి చెందిన ఎర్ర మల్లయ్య తండ్రి రాజయ్య, ఎర్ర సతీష్ తండ్రి మల్లయ్య అనే రైతులకు సర్వే నెంబర్ 189, 190, నాలుగు ఎకరాల పంట పొలం ఉండగా అట్టి పొలంలో వరి పంట వేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పాలేరు వాగుపై ఇంజనీరింగ్ ప్లాన్ లేకుండా ఓ కాంట్రాక్టర్ చెక్ డాం నిర్మిస్తున్న క్రమంలో పక్కనే ఉన్న ఈ రైతులు నిబంధనలను గాలికి వదిలేసి అసంపూర్తిగా నిర్మాణం పనులు జరుగుతుండగా అడ్డుకోవడం జరిగింది. దీన్ని లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో బాధితులు సంబంధిత అధికారులు తాసిల్దార్, ఎఇ కలెక్టర్లకు, అప్పటి ప్రజాప్రతినిధులకు ఈ అసంపూర్తి నిర్మాణం వల్ల రెండున్నర ఎకరాలు పాలేరు వాగులో వస్తున్న నీటి ప్రవాహానికి వరి పంట కొట్టుకుపోయి నష్టపోయామని, పంట పొలం గట్లన్నీ చెడిపోయి గోతులుగా ఏర్పడ్డాయని మా పంట పొలాన్ని చదును చేసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఇది జరిగే ఐదు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ మా సమస్య తీరలేదని కొత్తగా అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి మాకు న్యాయం చేయాలని తెలిపామని వారు వాయిస్ టుడే ప్రతినిధికి తమ గోడును విన్నవించుకున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు చెక్ డాం నిర్మాణాన్ని పరిశీలించి నష్టపోయిన రెండున్నర ఎకరాల పంట పొలాన్ని చదును చేసి చెక్ డాం నిర్మాణాన్ని పూర్తిచేసి భవిష్యత్తులో చెక్ డాం ద్వారా వచ్చే నేటి ప్రవాహంతో వరి పంట నష్టం కాకుండా చూడాలని మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

ఆస్తి పన్ను వసూళ్లలో వినుత నిరసనలు

ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించిన అధికారులు

రాయితీ ప్రకటనతో వసూల్ పై ఆశలు

గులాబీ పూలు ఇచ్చి వినుత నిరసన

మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్

తొర్రూర్ మార్చి 20, వాయిస్ టుడే : మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరైన ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు. బుధవారం తోరూర్ పట్టణంలోని పేరుకుపోయిన బకాయి వసూళ్లలో భాగంగా కొన్నింటిని సీజ్ చేశామని డప్పులతో వినూత నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని. గులాబీ పూలు ఇచ్చి టాక్స్ కట్టాలని వినూత నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023 24 సంవత్సరానికి గాను భారీగా పేరుకుపోయిన ఆస్తి పన్ను దారులకు నోటీసులు ఇచ్చి రెండు మూడు రోజులుగా సంబంధిత పేరుకుపోయిన బకాయిదారులకు మౌఖికంగా చెప్తున్నా కానీ ఇంతవరకు టాక్స్ కట్టని సముదాయాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. గులాబీ పూలు ఇచ్చి పేరుకుపోయిన మున్సిపల్ టాక్స్ కట్టాలని పూలతో వినూత నిరసన చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ఆస్తి పన్నుపై అధిక మొత్తంలో పెనాల్టీ పైన 90% మినహాయింపు ఇస్తున్నందున అందరూ ఉపయోగించుకొని పేరుకుపోయిన తమ ఆస్తి పన్నులను 90 శాతం మినయింపుతో సకాలంలో చెల్లించి లబ్ధి పొందాలన్నారు అలాగే పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. వార్డ్ ఆఫీసర్లు దేవేందర్. పట్టాభి. నవీన్. ఉపేంద్ర. రేణుక. బిల్ కలెక్టర్లు శంకర్. యాకయ్య. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు,

హుజూర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా నేనే ఉంటా : గుంటకండ్ల జగదీష్ రెడ్డి

హుజుర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

హుజుర్ నగర్, మార్చ్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు మేళ్లచెరువు రోడ్డులో హుజుర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ప్రస్తుత సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ హాజరయ్యారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి హుజూర్నగర్ బాధ్యతలు కూడా చూస్తారని సమావేశంలో వెల్లడించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగ యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, తిప్పన విజయ సింహారెడ్డి, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.హుజుర్ నగర్ స్థానిక మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బిజెపిలోకి వెళ్లడంతో హుజుర్ నగర్ పట్టణంలో జరిగిన హుజూర్నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ,నేతలు మాట్లాడినారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే హుజుర్నగర్ లో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది..నాయకులు కార్యకర్తలు అంత ఉత్సాహంగా ఉన్నారు. హుజుర్నగర్ కు ఇన్చార్జిగా నేనే ఉంటా, ఎక్కువ సమయం హుజుర్నగర్ కి కేటాయిస్తా.. ఎవరు అధైర్యపడకండి, అండగా ఉంటాను పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటాము.హుజుర్నగర్ లో పార్టీ క్యాడర్ చాలా బలంగా ఉంది కొత్త నాయకులను తయారు చేద్దాం అది పార్టీకి, కేసీఆర్ కు చాలా సులభం,ఎంతో మంది నాయకులను తయారు చేశారు. నాయకుడు పోయినా,వేరే పార్టీ లోకి మారినా ఎవరూ పోలేదు, క్యాడర్ ఎక్కడికి పోలేదు పార్టీలోనే ఉన్నారు.మిమ్ములను చూస్తుంటే, సంతోషం కలుగుతుంది. పార్టీ లో ఎటువంటి నైరాశ్యం లేదు ఇంతకుముందు ఎలా ఉన్నారో ఇప్పుడు అలానే ఉన్నారు.హుజుర్ నగర్ లో రైతులు ఎక్కువగా ఉంటారు. వాళ్ళకి ఇప్పటివరకు రైతుబంధు ఇవ్వలేదు.పార్టీ శ్రేణులు అంతా సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఆ నమ్మకం నాకు ఉంది అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ దెబ్బతీసేలా హుజూర్నగర్ నియోజకవర్గం లో పునర్ వైభవం పార్టీకి వచ్చేలా ఓట్లు వేయించి మెజారిటీ తెప్పించాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల కమిటీ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉద్యమకారులు,అన్ని మండలాల వివిధ విభాగాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

ఆర్ ఎల్ మూర్తి

ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్

SFI రాష్ట్ర అధ్యక్షులు

హనుమకొండ 20 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) కాకతీయ యూనివర్సిటీ లోని ఎస్డిఎల్సి జాఫర్ నిజాం సెమినార్ హాల్లో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ 51వ మహాసభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ రీసెర్చ్ స్కాలర్ ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ సైంటిఫిక్ టెంపర్ లేని %చీజూ% -2020 నీ రద్దు చేయాలని విద్యాసంస్థల్లో మతాన్ని జొప్పించడాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని బడా పెట్టుబడిదారి కంపెనీలకు జీతగాళ్లుగా తయారు చేసే విద్య విధాన రద్దుకై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని అలాగే పూర్తిగా కేంద్ర విషయ కౌగిలిలోకి విద్యా వ్యవస్థను ఇముడుచుకునే విధంగా బిజెపి తయారు చేసిందని ఆరోపించారు ఎన్ ఈ పి- 2020 ని రద్దు చేసేంతవరకు విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.

అనంతరం 17 మందితో నూతన కాకతీయ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కమిటీని రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి ప్రకటించారు. నూతనంగా ఎస్ ఎఫ్ ఐ కే యు ప్రెసిడెంట్ గా సాయి కిరణ్ కార్యదర్శిగా స్టాలిన్ ఉపాధ్యక్షులుగా పరిమిల, అరుణ్ సహాయ కార్యదర్శిగా అనూష, జస్వంత్ ట్రెజరర్ గా అభిరామ్ కమిటీ సభ్యులుగా వరుణ్ తేజ్ సాయి ప్రసన్న సందీప్ తేజస్విని సాయి తేజ పవన్ లను ఎన్నుకున్నారు అనంతరం మహాసభ నూతనంగా ఎన్నికైన కమిటీ ఈ తీర్మానాలను చేసింది యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని పరిరక్షించాలని కేయూ అభివృద్ధికి వెయ్యి కోట్లు కేటాయించాలని రద్దు చేయాలని యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి అలాగే రాజకీయ జోక్యం లేకుండా సరైన అర్హతలు కలిగిన ప్రొఫెసర్లను బీసీలుగా నియమించాలి పెంచిన ఫీజులను తగ్గించాలి సెల్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా చేయాలి రాష్ట్ర యూనివర్సిటీలో విద్యార్థి సంఘ ఎన్నికల నిర్వహించాలి కేయూ ఉమెన్స్ బిటెక్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని అలాగే అమ్మాయిలకు జీఏసిహెచ్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించింది. ఎన్నుకోబడిన కార్యవర్గం తీర్మానం చేసినటువంటి వాటిపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని యూనివర్సిటీల రక్షణకై యూనివర్సిటీలో నెలకొన్నటువంటి సమస్యల పరిష్కారానికి విద్యార్థి ఉద్యమ నిర్మిస్తామని ప్రకటించింది నూతనంగా ఎన్నుకోబడినటువంటి కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో SFI హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ , కాంట్రాక్ట్ లెక్చరర్స్ ప్రెసిడెంట్ లోతు శ్రీధర్ కుమార్ వివిధ డిపార్ట్మెంట్ల విద్యార్థులు యూనివర్సిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాదిగలకు కాంగ్రెస్‌లో అన్యాయం

నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా నేనే అర్హుడిని

మల్లు రవికి ఇప్పటికే క్యాబినెట్ హోదా

ఖమ్మం నేతలు నిజాలు దాచేస్తున్నారు

తక్షణమే మీరు జోక్యం చేసుకోండి

సోనియాగాంధీకి సంపత్‌కుమార్ లేఖ

హైదరాబాద్, మార్చి 20: నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా తానే అన్నివిధాలా అర్హుడినని, తక్షణమే జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీకి లేఖ రాశారు. వాస్తవాలను దాచిపెట్టి తనకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మాదిగ ఉపకులానికి చెందిన తానే నాగర్‌కర్నూల్ స్థానానికి అన్ని అంశాల్లో అర్హత కలిగిన, గెలవగల అభ్యర్థినని వివరించారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 17,30,781 మంది కాగా అందులో మాదిగ ఓటర్లు 3,75,532, మాల ఓటర్లు 62,801 మంది ఉన్నారని వివరించారు. ఖమ్మం నాయకులు, ఏఐసీసీ నాయకులు కలిసి వాస్తవాలను అణచిపెట్టి, అదే నియోజకవర్గంలో నాలుగుసార్లు ఓడిపోయిన, మాల కులానికి చెందిన మల్లు రవి పేరును ఖరారు చేశారని, హార్డ్‌కోర్ కార్యకర్తనైన తనకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మల్లు రవికి ఇదివరకే ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధిగా క్యాబినెట్ హోదా కల్పించారని గుర్తుచేశారు. తాను ఇన్‌చార్జి సెక్రటరీగా మహారాష్ట్ర స్రీనింగ్ కమిటీ సమావేశాల్లో బిజీగా ఉన్న సమయంలో మల్లు రవి పేరును సీఈసీకి ప్రతిపాదించారని పేర్కొన్నారు.

జీరో బిల్లు రానివారికి ప్రత్యేక కౌంటర్లు

ఎంపీడీవో, మున్సిపల్, సరిల్ ఆఫీసుల్లో ఏర్పాటు

పత్రాలతో సంప్రదిస్తే వెంటనే సవరణ: ప్రభుత్వం

గృహజ్యోతి
ప్రతి కుటుంబానికి
200 యూనిట్లు

హైదరాబాద్, మార్చి 20: అన్ని అర్హతలు ఉండీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు రానివారికోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వం తెలిపింది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని, పథకంలో లబ్ధి పొందేందుకు అర్హులైనా కూడా యూనిక్ సర్వీస్ (యూఎస్‌సీ) నెంబర్, ఆహారభద్రత వివరాలు తప్పుగా నమోదు వంటి కారణాల వల్ల అనేక మంది జీరో బిల్లుకు దూరమయ్యారు. ఇలాంటి వారు తమ వివరాలు సరి చేసుకునేందుకు మండల పరిషత్తు, మున్సిపల్, జీహెచ్‌ఎంసీ సరిల్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వం పేర్కొన్నది. ఇది ఒక నిరంతర ప్రక్రియ అని తెలిపింది.

25వ గ్రంథాలయ ప్రారంభోత్సవానికి వస్తా.. ఆకర్షణకు ప్రధాని ఆశీస్సులు

సనత్‌నగర్, మార్చి 20: తాను సేకరించిన పుస్తకాలతో ఈ ఏడాది చివరికి మొత్తం 25 గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానంటున్న సనత్‌నగర్ విద్యార్థిని ఆకర్షణ సతీషను ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు. బేగంపేట హెచ్‌పీఎసలో 8వ తరగతి చదువుతున్న ఆకర్షణ సతీష్ తాను సేకరించిన 7 వేల పుస్తకాలతో పలు ప్రాంతాల్లో ఇప్పటికే 10 గ్రంథాలయాలను నెలకొల్పింది. ఈ విషయం తెలుసుకున్న ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆకర్షణను అభినందించారు. ఈ మేరకు పీఎంవో కార్యాలయం నుంచి అందిన పిలుపు మేరకు ఈ నెల 18న సాయంత్రం తమిళనాడులోని కోయంబత్తూరు పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఆమెను కలుసుకొనేందుకు రెండు నిమిషాల సమయం ఇచ్చారు. అయితే ఊహించని విధంగా ప్రధాని విద్యార్థిని ఆకర్షణతో 23 నిమిషాలు సంభాషించారు. త్వరలో కోయంబత్తూరులోని కేన్సన్ ఆస్పత్రిలో, తిరువూరులో, తెలంగాణలో మరో 10 భరోసా సెంటర్లలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆకర్షణ సతీష్ ప్రధానికి తెలిపారు. తన సంకల్పానికి సాయంగా ప్రధాని మోదీ 2 వేల పుస్తకాలను బహుమతిగా అందించారని, 25వ గ్రంథాలయ ప్రారంభోత్సవానికి వస్తానని హామీ ఇచ్చి ఆశీర్వదించారని ఆకర్షణ సతీష్ తెలిపారు.

రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే సీజ్

సిరిసిల్ల, మార్చి 20: లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఆధారాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే సీజ్ చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశించారు. బుధవారం ఫ్లయింగ్ స్క్వాడ్, సాటిస్టిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్ బృందాలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డబ్బులు, మద్యం, గిఫ్ట్ ప్యాక్‌లు సీజ్ చేసే క్రమంలో వీడియో తీయాలని సూచించారు. సీజ్ చేసిన వాటికి సంబంధించి రసీదులు అందజేయాలన్నారు. డబ్బులు తీసుకెళ్లేవారు వాటికి సంబంధించి పత్రాలు, ఆధారాలు వెంట ఉంచుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా అధికారులు బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. రూ.10 వేల కంటే ఎక్కువ విలువైన వస్తువులను జీఎస్టీ బిల్లు లేకుండా తరలిస్తే సీజ్ చేయాలన్నారు. సీ విజిల్ యాప్ వినియోగం ఫిర్యాదులు వస్తే ఎంత సమయంలో చేరుకోవాలి. ఎన్ని నిమిషాల్లో క్లోజ్ చేయాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

గురుకులాల్లో విద్యార్థుల ఘర్షణ

ఎనిమిదో తరగతి విద్యార్థిపై తోటి విద్యార్థుల దాడి

కొత్తకోటలో మాట వినడం లేదని విద్యార్థుల గొడవ

ఆర్సీవో విచారణ.. పది రోజులపాటు నలుగురి సస్పెండ్

వెల్గటూర్/కొత్తకోట, మార్చి 20: గురుకుల పాఠశాలల్లో కలిసిమెలిసి ఉండాల్సిన విద్యార్థులు తరచూ ఘర్షణలకు దిగుతున్నారు. జూనియర్లు, సీనియర్లు అనే భావన తీసుకొచ్చి దాడులకు దిగుతున్నారు. మాట వినడం లేదన్న కోపంతో మితిమీరి ప్రవర్తిస్తున్నారు. అందుకు.. జగిత్యాల, వనపర్తి జిల్లాల్లోని గురుకుల పాఠశాలల్లో వారం రోజుల కిందట జరిగిన గొడవలే నిదర్శనం. తల్లిదండ్రుల చొరవతో ఈ రెండు చోట్ల జరిగిన ఘటనలు ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చాయి. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గుంజపడుగుకు చెందిన పస్తం లత-కనకయ్య కొడుకు రిషి (13) వెల్గటూర్ మండలం స్తంభంపల్లి బీసీ గురుకులంలో 8వ తరగతి చదువుతున్నాడు. తన పుట్టినరోజున రిషి డ్రెస్ దొంగిలించాడని తోటి విద్యార్థి రాము జనవరి 9న 9, 10వ తరగతి చదువుతున్న అభినయ్, శ్రీహర్ష, శ్రీకాంత్‌కు చెప్పాడు. అదే రోజు రాత్రి ఆ ముగ్గురు డ్రెస్ గురించి రిషిని అడిగారు. తనకేం తెలియదని చెప్పినా వినకుండా పరీక్ష ప్యాడ్‌లతో తలపై గట్టిగా కొట్టగా తలకు తీవ్రగాయమైంది. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే.. బిల్డింగ్‌పై నుంచి తోసేస్తామని బెదిరించడంతో రిషి ఎవరికీ చెప్పలేదు. కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురవుతుండటంతో తల్లిదండ్రులు హాస్టల్ నుంచి ఇంటికి తీసుకెళ్లి తరచూ దవాఖానల్లో చూపించారు. అయినా తగ్గకపోవడంతో మూడు రోజుల క్రితం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ వైద్యుడికి చూపించగా, వైద్యుడి సలహా మేరకు ఎంఆర్ఐ తీయించారు. తలకు బలమైన గాయం కావడంతో మెదడులో రక్తం గడ్డ కట్టినట్టు వైద్యులు గుర్తించారు. దీంతో తల్లిదండ్రులు రిషిని నిలదీయగా.. అసలు విషయం చెప్పాడు. ఆగ్రహించిన తల్లిదండ్రులు, బంధువులు బుధవారం గురుకులానికి చేరుకొని ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని తల్లిదండ్రులను సముదాయించారు.

వనపర్తి జిల్లాలో..

కొత్తకోట పట్టణ సమీపంలోని సాంఘిక సంక్షేమ (వీపనగండ్ల) గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులపై 9వ తరగతి స్టూడెంట్స్ కొన్ని రోజులుగా దాడికి పాల్పడుతున్నారు. జూనియర్స్ చెప్పిన మాట వినడం లేదని తరచూ కర్రలతో దాడి చేస్తున్నా.. బాధిత విద్యార్థులు ఎవరికీ చెప్పలేదు. రెండు రోజుల క్రితం 9వ తరగతి చదువుతున్న హర్ష, శివాజీ, కేతన్, ప్రసాద్ 8వ తరగతి విద్యార్థుల వీపులపై కర్రలతో దాడి చేయగా వాతలు పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బుధవారం పాఠశాలకు చేరుకొని ప్రిన్సిపాల్ దయాకర్‌ను నిలదీశారు. ఆర్సీవో విద్యులతకు సమాచారం అందించగా.. పాఠశాలకు చేరుకొని విద్యార్థులను విచారించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన నలుగురు విద్యార్థులను పది రోజులపాటు సస్పెండ్ చేశారు.

Shot on OnePlus

చెన్నారావుపేట సహకార సంఘం రైతుల పాలిట శాపంగా మారింది

నర్సంపేట (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ హామీ ఇవ్వగా రైతులకు రుణాలు ఇవ్వడానికి సుమారు 8 కోట్ల రూపాయలు సహకార సంఘంలో ఉన్నప్పటికీ రైతులకు రుణాలు ఇవ్వక రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కొత్త సభ్యులు రుణాల కొరకు ఎదురుచూడబట్టి సుమారు పది సంవత్సరాలు గడుస్తున్నా ఈరోజు వరకు కూడా వారికి రుణాలు దక్కడం లేదు. రైతులకు రుణాలు ఇవ్వవలసిన పాలకవర్గం వారి జేబులు నింపుకోవడానికి మార్కెట్ రేటుకు మించి భూములు కొనడం గోదాముల నిర్మాణం వైపే మొగ్గుచూపడం ఆశ్చర్యంగా ఉంది ఇట్టి విషయంపై డిసిఓ సంజీవరెడ్డిని వివరణ అడగా చెన్నారావుపేట సహకార సంఘం వారికి గోదాముల నిర్మాణానికి, భూమి కొనుగోలుకి సంబంధించి ఎటువంటి అనుమతులు లేవని తెలియజేశారు ఒకవేళ అటువంటి చర్యలు ఏమైనా సంఘం తరఫున జరిగి ఉంటే పాలకవర్గాన్ని బర్తరఫ్ చేస్తానని కార్యదర్శిని విధుల నుండి తొలగిస్తానని తెలియజేశాడు. చెన్నారావుపేట రైతులు పంటల దిగుబడి లేక పంట నష్టాలతోటి కుదేలై ఉన్నందున రైతులకు 67 వ సాధారణ మహాసభ సమావేశం 26-03-24 మంగళవారం రోజు కంటే ముందుగానే ప్రతి సభ్యునికి అర్హతకు తగ్గట్టుగా పంట రుణాలు ఇవ్వాలని చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. ఇవ్వని పక్షంలో ఆదివారం నుండి నిరవధిక నిరాహార దీక్ష చెన్నారావుపేట సొసైటీ కార్యాలయంలో చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతులు దేశెట్టి రాజు, ఇరుకుల శ్రీను, జక్క వెంకటేశ్వర్లు, భూక్య బద్రు, చిలుకూరి నగేష్, సముద్రాల బిక్షపతి ,నూనెవాసుదేవ్ ,రాదారపు ఏకాంబరం ,వల్లజి శ్రీను ,వంగపల్లి రాజు, ఇండ్ల సునీల్ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను కూల్చివేత

నగరపాలక కమిషనర్..!

పెద్దపల్లి జిల్లా: మార్చి. 20 (వాయిస్ టుడే) గోదావరిఖని: మేడిపల్లి చౌరస్తా సర్వీస్ రోడ్డులో అక్రమ కట్టడాలను రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో బుధవారం తొలగించారు. రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి హెచ్ శ్రీకాంత్ , ఎ సి పి శ్రీనివాసరావు పర్యవేక్షించగా సానిటరీ విభాగం అధికారులు ,సిబ్బంది సహకరించారు. ఎన్ టి పి సి పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అర్చకులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

మక్తల్ మార్చ్ 20 వాయిస్ టుడే ప్రతినిధి: హిందూ దేవాలయాలలో దేవతామూర్తులకు నిత్యం పూజలు చేస్తున్న అర్చకులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి అర్చకుడికి వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ధూప ద్వీప నైవేద్య అర్చక సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు మఠపతి జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి జోషి రామాచారి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సాయంత్రం మక్తల్ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో నారాయణపేట జిల్లా ధూప ద్వీప నైవేద్య అర్చక సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ దేవాలయాలలో అర్చకత్వం చేస్తున్న పురోహితులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్చకులకు నెలసరి వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వం అర్చకులకు అండగా ఉండాలని వారు కోరారు. హిందూ సమాజాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి అర్చకుడు కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అర్చక సంఘం గౌరవ అధ్యక్షులు తిప్పయ్య స్వామి, అర్చకులు శ్యాంసుందర్ చారి జోషి, సిద్ధి రామయ్య స్వామి, శ్రీకాంత్ చారి కిష్టయ్య చారి, వెంకటయ్య చారి, శివయ్య స్వామి, సంతోష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి 'కో ఆపరేటివ్ సొసైటీ' : ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, మార్చి 20: పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లాలో కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కార్యాలయంలో కోఆపరేటివ్ సొసైటీ వార్షిక సమావేశం నిర్వహించారు. సొసైటీ ద్వారా చేసిన వార్షిక కార్యక్రమాలు.. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి.. సభ్యులకు అందాల్సిన బెనిఫిట్స్, వెల్ఫేర్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఎవరైనా మరణించినా, రిటైర్మెంట్ సమయంలో, పోలీస్ సిబ్బంది పిల్లల ఉన్నత చదువుల కొరకు ప్రతీ సంవత్సరం మెరిట్ స్కాలర్ షిప్‌లు కోఆపరేటివ్ సోసైటీ తరఫున ఆర్థిక చేయూతనందించాలన్నారు. భవిష్యత్తులో సొసైటీ ద్వారా చేపట్టాల్సిన పనులను బాడీ మెంబర్స్ అందరూ కలిసి సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. సిబ్బంది సంక్షేమం కోసం జిల్లా పోలీస్ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, డీఎసబీ సీఐ రాజు, వెంకటేశం, పోలీస్ ప్రెసిడెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.